విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 12, ఏప్రిల్ 2024 — 8 పేజీలు

సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే మార్గం ఆదర్శనీయం

విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్

విశాలాంధ్ర-కడప వైవీయూ : అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడంలో జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు ఫూలే అని యోగివేమన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ అన్నారు. గురువారం మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి ఉత్సవాలు యోగి వేమన విశ్వ విద్యాలయం పరిపాలన భవనంలో ఘనంగా నిర్వహిం చారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ కుల సచివులు ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య, ప్రధాన ఆచార్యులు ఎస్. రఘునాథ్ రెడ్డి, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని పూలేకు పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య చింతా సుధాకర్ మాట్లాడుతూ సమాజంలోని మనందరం జ్యోతిబాపూలే వారసత్వాన్ని ముందుకు తీసుకుపోవాల న్నారు. ఫూలే ఆయన సతీమణితో కలిసి బాలికల విద్యకు, మహిళల

-5లో

అందరి దృష్టి షర్మిలమ్మ ప్రసంగంపైనే..

నేడు పులివెందుల నియోజకవర్గంలో పర్యటన
ఏర్పాట్లు పూర్తిచేసిన కాంగ్రెస్ శ్రేణులు

విశాలాంధ్ర-పులివెందుల: ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి శుక్రవారం పులి వెందుల నియోజక వర్గంలో పర్యటించనున్నారు, ఆ మేరకు కాంగ్రెస్ శ్రేణులు పర్యటనా ఏర్పాట్లు పూర్తిచేశారు. పులివెం దుల నియోజకవర్గంలో ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా బాధ్య తలు చేపట్టిన అనంతరం ఎన్నికల పర్యటనకు పులివెందుల నియోజకవర్గానికి విచ్చేస్తున్న షర్మిలారెడ్డి ప్రసంగంపైనే అందరూ దృష్టి సారించారు. ఈ నెల 5 తేదీన కపడ పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల పర్యటన చేసేందుకు ఆ పార్టీ శ్రీకారం చుట్టింది. ఈ పరిణామ క్రమంలో ఐదు నియోజకవర్గాల పర్యటన పూర్తి చేసిన తర్వాత ఆమె శు క్రవారం పులివెందుల ప్రాంత పర్యటనకు విచ్చేస్తున్నారు. ఇది వరకు పర్యటనలో ఆమె సోదరుడు జగన్, దాయాది అవినాష్‌రెడ్డిల పైనే విమర్శలను ఎక్కుపెట్టారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య విషయమై ఆమెతో పాటు సోదరి సునితారెడ్డిలు తెరపైకి తీసుకువచ్చారు. ప్రతి చోటా వారిరువురిపైనే విమర్శనాస్త్రాలను సంధించారు. వివేకా హత్య కేసులో పోరాటం చేస్తున్న సోదరి సునితారెడ్డికి తాను కూడా ఒక ఆయుధాన్నవుతానని వివిధ సందర్భాలల్లో షర్మిలారెడ్డి వెల్లడించారు. ఇదిలావుండగా మేమంతా సిద్ధం సభ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ బాబాయ్ హత్యపై స్పందించారు. చిన్నాన్న హత్య ఎలా జరిగిందో ఆ దేవుడికి, జిల్లా ప్రజలకు తెలుసుని ప్రసగించారు. దీంతో జగన్ వ్యాఖ్యలకు మొదట వివేకా కుమార్తె సునితారెడ్డి స్పందిస్తూ చిన్నాన్న అంటే బంధువులకు ఉన్న విశ్వనీయత తెలుసా అంటూ జగన్‌కు కౌంటరు ఇచ్చారు. ఓ అడుగు ముందుకేసి హంతకులను పక్కనె పెట్టుకుని వివేకా హత్య దేవుడికే తెలుసు అని ఎలా అంటారని సునితారెడ్డి ప్రశ్నించారు. అప్పటి నుంచి సోదరితో పాటు షర్మిలారెడ్డి కూడా అవకాశం దొరికినప్పుడలా జగన్, అవినాష్‌రెడ్డిలపై విమర్శనాస్త్రాలను సంధిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో సొంత నియోజకర్గం పులివెందుల ప్రాంత పర్యటనకు విచ్చేస్తున్న షర్మిలారెడ్డి ప్రసంగం ఎలా ఉంటుందన్న కోణంలో ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఎన్నికల

-4లో

అధికారాన్ని కాపలా కుక్కలా భావిస్తున్న ఎమ్మెల్యే

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఈశ్వరయ్య

విశాలాంధ్ర -కమలాపురం : కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి అధికారం తన ఇంటి కాపలా కుక్కలా భావిస్తున్నాడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. పదేళ్లుగా ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కమలాపురం నియోజక వర్గంలో చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రజా స్వామిక హక్కులను కాలరాస్తూ పెత్తందారి మనస్తత్వంతో భూకామాందుడుగా ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారన్నారు. చెన్నూరు షుగర్ ఫ్యాక్టరీ, కమలాపురం ఫ్లైఓవర్ బ్రిడ్జ్, కరువు, పంటలకు నీళ్ళు వంటి అంశాలను మరియు కమలాపురం ప్రాంత సమస్యలను ఏనాడు అసెంబ్లీలో ప్రస్తావించలేదని ఎద్దేవా చేశారు. 1955 తరువాత అనేక రాజకీయ పార్టీలను చూశారని నాటి నుంచి నేటి వరకు కమలాపురం అభివృద్ధిని పరిశీలించి జరగబోయే ఎన్నికల్లో విజ్ఞతతో ఓటు వేయాలన్నారు. ఎన్డీఏ అభ్యర్థి మరియు వైసీపీ అభ్యర్థులకు కాకుండా ఇండియా కూటమికి ఓటేస్తే దేశాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. ప్రశ్నించే గొంతుకలైన కమలాపురం అసెంబ్లీ అభ్యర్థి గాలి చంద్ర కంకికొడవలి, కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్.షర్మిలారెడ్డి హస్తం గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కమలాపురం ఏరియా కార్యదర్శి పి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బలిజపల్లి గంగమ్మ జాతరకు పోటెత్తిన భక్తజనం

అమ్మవారిని దర్శించుకున్న మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి

విశాలాంధ్ర-రాజంపేట : జిల్లాలోని ప్రసిద్ధిగాంచి రెండవ అతిపెద్ద బలిజిపల్లె గంగమ్మ జాతర గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. వేకువ ఝాము నుంచే వేలాది మంది భక్తులు బలిజిపల్లెకు చేరుకొని అమ్మవారి దర్శనం చేసుకుని పొంగళ్ళు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. రాజంపేట పట్టణంలో అడుగడుగునా అమ్మవారి భక్తులు మజ్జిగ, మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. జాతర ప్రాంగణంలోనూ ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు మజ్జిగ, మంచినీరు, అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులకు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా రాజంపేట డిఎస్పి వివింకె చైతన్య ఆధ్వర్యంలో పట్టణ సిఐ మద్దయ్య ఆచారి నలుగురు ఎస్సైలు, 120 మంది పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు పెరుగుతున్న రద్దీని నియంత్రిస్తూ ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా నియంత్రించారు. మండుతున్న ఎండలను సైతం లెక్క చేయకుండా చిన్నపిల్లలు, వృద్ధులు సైతం అమ్మవారి దర్శనానికి ఎగబడ్డారు. సామాన్య ప్రజలతో పాటు రాజకీయ ప్రముఖులు ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, టిడిపి కూటమి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం, వైయస్సార్సీపి అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి భత్యాల చెంగల రాయుడు, పోతు గుంట రమేష్ నాయుడు, నాగోతు రమేష్ నాయుడు తదితరులు జాతరలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్

కూటమి విజయం ఖాయం- తమ హయాంలోనే అభివృద్ధి
ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు భూపేష్, ఆది

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించడం ద్వారా రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడబోతోందని కడప పార్లమెంటు, జమ్మల మడుగు అసెంబ్లీ కూటమి అభ్యర్థులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి, చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని తిప్పలూరు గ్రామ సమీపంలో గల ఓ ఫంక్షన్‌హాలులో గురువారం ఎర్రగుంట్ల అర్బన్, రూరల్ ఎన్డీఏ కూటమి శ్రేణుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భూపేష్, ఆది మాట్లాడుతూ ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడంతో పాటు ఆర్థికంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎర్రగుంట్ల పట్టణ ప్రజల శాశ్వత నీటి సమస్యను పరిష్కరించేందుకు వీలుగా రూ.109 కోట్ల ప్రపంచబ్యాంకు నిధులతో గండికోట నుండి నూతన పైపులైన్ ఏర్పాటుకు చర్యలు ప్రారంభించామని అయితే ఆ పథకం నేటికీ కార్యరూపం దాల్చలేదని ఇందుకు ప్రస్తుత ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కమీషన్ల కక్కుర్తే కారణమన్నారు. తమ హయాంలో ఎర్రగుంట్ల ప్రాంతంలో అనేక అభివృద్ధి పనులు సాధ్యమయ్యాయని గుర్తుచేశారు. ప్రస్తుత ఎమ్మెల్యేకు దోచుకోవడం మీద ఉండే శ్రద్ధ ప్రజా సమస్యల పరిష్కారం లేదని మండిపడ్డారు. ఏ రాజకీయ నాయకులైనా ఆయా ప్రాంతాలను అభివృద్ధి పరచడం, ఆస్తులను పెంచడం, వసతులను కల్పించేందుకు కృషి చేసినప్పుడే ప్రజల ఆదరాభిమానాలు చూరగొనవచ్చునని స్పష్టం చేశారు. ఈ నలభై రోజుల్లో ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి అభ్యర్థుల విజయానికి శ్రమించాలని పిలుపునిచ్చారు. జిల్లా వాసి అయిన ముఖ్యమంత్రికి జిల్లాలో కరువు కనిపించకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరువు మండలాల ప్రకటనలో జిల్లాకు అన్యాయం జరిగిందని ఫలితంగా రైతులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవగుడి కుటుంబం పనిచేస్తుందని భావిస్తే తమకు జరగనున్న ఎన్నికల్లో సహకరించాలని వినతి చేశారు. దేశానికి ప్రధాని మోదీ నాయకత్వం

-4లో

నేడు తోటపల్లికి ఎమ్మెల్యే రాక

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండల పరిధిలోని తోట్లపల్లె పంచాయతీ ఎన్నికల ప్రచారం తోట్లపల్లి (ఎస్సీ కాలనీ), ఓసి కాలనీ, నర్సిరెడ్డి పల్లె, పాపిరెడ్డి పల్లె గ్రామాలలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లోను దృష్టిలో పెట్టుకొని ఇంటి ప్రచారంలో మైదుకూరు శాసనసభ్యులు, శెట్టిపల్లి రఘు రామిరెడ్డి బ్రహ్మంగారిమఠం జడ్పిటిసి సభ్యులు రామ గోవిందరెడ్డి మండల అధ్యక్షులు వీరనారాయణరెడ్డి స్థానిక సర్పంచ్ రాయపురెడ్డి లక్ష్మీదేవి స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతి నిధులతో ఇంటింటి ప్రచారాన్ని చేపడుతున్నట్లుగా సర్పంచ్ లక్ష్మీదేవి తెలిపారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి మండల వైసీపీ అధ్యక్షులు మేకల రత్నకుమార్ యాదవ్, సాకార పరపతి సంఘం చైర్మన్ నేలటూరి సుబ్బారెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం తెలిపారు.

పూలే అడుగుజాడల్లో పయనిద్దాం

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : అణగారిన వర్గాల కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని, ఆయన అడుగుజాడల్లో మనమందరం పయనిద్దామని డిఆర్ఓ సత్య నారాయణరావు పేర్కొన్నారు. గురువారం ఉదయం స్థానిక రాయ చోటి కలెక్టరేట్లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా డిఆర్ఓ సత్యనారాయణ రావు, ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ సత్య నారా యణరావు మాట్లాడుతూ మహాత్మ జ్యోతి రావు పూలే కుల వివక్షతపై ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఆయన పోరాటాల ఫలితంగానే బడుగు బలహీన వర్గాలకు హక్కులు రావడం జరిగిందన్నారు. అదేవిధంగా దేశంలో కుల వివక్షతను రూపుమాపడం జరిగిందని, మహిళలకు విద్యాపరంగా అనేక అవకాశాలు రావడం జరిగిందని అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి సందప్ప మాట్లాడు తూ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం మరియు మహిళా సాధి కారత కోసం మహాత్మ జ్యోతిరావు పూలే ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం మనమందరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి సందప్ప, ఆ శాఖ సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందుల పట్టణంలో గురువారం పేదలకు బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేశారు. రంజాన్ పర్వదినం పురస్కరించుకొని నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ రసూల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. పండుగ పూట పేదలు పస్తులు ఉండకూడదనే ఉద్దేశంతో కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు రసూల్ వెల్లడించారు. కార్యక్రమంలో శ్రీ రంగనాథ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సుధీకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలం రెడ్డివారిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గాంధీ నగర్, గుండాలపల్లి, సింగిరివారిపల్లి తదితర ప్రాంతాలలో గురువారం కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్ నియోజకవర్గ ఇన్చార్జి రథసారథి ముక్కారా పానంద రెడ్డి సతీమణి వరలక్ష్మమ్మ, తనయుడు సాయివికాస్ రెడ్డి, ధర్మపత్ని శిరీషరెడ్డి తదితరులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కూటమి అభ్యర్థులు ఎమ్మెల్యే అభ్యర్థి ఆరవ శ్రీధర్ గ్లాస్ గుర్తుపైన, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కమలం గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించి ప్రగతికి బాటలు వేయాలని కోరారు. జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, రాయపాటి అజయ్, విజయ్, జయపాల్ నాయుడు, సుబ్బారెడ్డి, పగడాల అంజన్ కుమార్, సాయం శ్రీధర్, పగడాల మణి, పూల రఘు, అంకిశెట్టి మణి తదితరులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

భావితరాలకు స్ఫూర్తి పూలే : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఒక సామాన్య డిగా మొదలై ఒక సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన పూలే జీవితం అందరికీ ఆద ర్శనీయ మన్నారు. గురువారం మహాత్మ జ్యోతి రావు పూలే 197 వ జయంతి సందర్భంగా చిట్వేల్ రోడ్డు లోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న పూలే కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రభుత్వం వినూత్న పథకాల ను చేపట్టిందన్నారు. అణగారిన వర్గాల విముక్తికి జీవిత కాలం పోరాటం చేశారన్నారు. బాల్య వివాహాలకు, మూఢనమ్మకాలకు, సతీసహగమ నానికీ వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని నడిపారన్నా రు. వితంతు పునర్వివాహాల కోసం కృషి చేశార న్నారు. వితంతువులకు జన్మించిన పిల్లల కొరకు ఒక శరణాలయాన్ని స్థాపించారన్నారు. పురోహితులు లేని పెళ్లిళ్లు జరిపి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారన్నా రు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలి, అప్పుడే సమసమాజ స్థాపన జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమనవర్ధ, జెడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, సర్పంచి బుడిగి శివయ్య, ఉపసర్పంచ్ తోట శివసాయి, బిసి నాయకులు కొరెడ్డి శిద్దయ్య, సర్పం చులు కోటగుండ్ల గోపి, దొమ్మరాజు సుబ్రమణ్యం రాజు, మల్లెం ఈశ్వరయ్య, పట్టణ అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు, ఎంపిటిసి ఆంజనేయులు, వైసిపి నాయకులు తొండం రాజేంద్ర, సింగమాల రాజగోపాల్, వినోద్ కన్న, దామర్ల సిద్దయ్య, డివి రమణ, సురేంద్ర నాథ్ రెడ్డి తదితరులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

టిడిపి నుంచి వైసీపీలోకి భారీ చేరికలు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీ 15వ వార్డులోని ఎస్సీ బాలికల హాస్టల్ వెనుక వీధిలో వార్డు ఇంచార్జి సన్నా శ్రీను రావు ఆధ్వర్యంలో 50 కుటుంబాల వారు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వై.యస్. ఆర్.సిపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలకు ఆకర్షితులై టిడిపిని వీడి వై.యస్.ఆర్.సిపి లో చేరారు. వార్డులోని టిడిపి నాయకులు తుపాకుల శ్రీనివాసులు, తుపా కుల రాజా, తుపాకుల వెంకటేష్, బత్తల కిషోర్, బత్తల అశోక్, తిరుపతి వీర మోహన్, తిరుపతి రాజేశ్వరి, తుపాకుల కల్పన, తుపాకుల దేవి, బత్తల గంగాదేవి, ఇడగొట్టు శ్రీనివాసులు, ఇడగొట్టు అంజనమ్మ, ఇడగొట్టు బాలరాజు, ఇడగొట్టు లక్ష్మీదేవి, ఇడగొట్టు గోపాల్, ఇడగొట్టు లక్ష్మీదేవి తదితర 50 కుటుంబాల వారికి మైదుకూరు ఎమ్మె ల్యే శెట్టిపల్లె రఘు రామిరెడ్డి, మైదుకూరు నియోజకవర్గ వై. యస్. ఆర్.సిపి సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి పార్టీ కండు వాలను వేసి వై.యస్. ఆర్.సిపి పార్టీ లో సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ, ఎమ్మెల్యే రఘు రామిరెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించేందుకు వార్డు లో తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి సన్న శ్రీనురావు, వైసీపీ మండల కన్వీనర్ గల్లా నరసింహారెడ్డి, ములే భరత్ కుమార్ రెడ్డి, ఎంఆర్ఎఫ్ సుబ్బయ్య, ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, అన్నలూరు శ్రీనివాసులు రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, చుక్క బొట్టు రామయ్య పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే..

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి బిటెక్ రవి స్పష్టీకరణ

విశాలాంధ్ర-పులివెందుల / లింగాల: ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని పులివెందుల ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) తెలియజేశారు. పులివెందుల నియోజకవర్గ ఎన్నికల ప్రచారం లో భాగంగా తొండూరు మం డలంలోని తొండూరు, లింగాల మండలంలోని గుణకనపల్లె, వేముల మండలంలోని పెర్నపాడు, పెండ్లూరు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి స్థానిక ప్రజలతో, టిడిపి ,బిజెపి, జనసేన, శ్రేణులతో సమావేశమై వారితో ఆప్యాయంగా మాట్లాడుతూ తన పర్యటనను కొనసాగించారు. టీడీపీ, జనసే, బీజేపీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహాశక్తి పథకం ద్వారా మహిళలకు యేటా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఆడబిడ్డ నిధి ద్వారా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డకు ప్రతినెల 1500 రూపాయలు, తల్లికి వందనం ద్వారా ప్రతి ఇంటిలో ఎంత మంది పిల్లలు చదువుతున్న వారందరికీ ఒక్కొక్కరికి యేటా 15 వేల రూపాయలు ఆర్థికసాయం అందిస్తార న్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో పులివెందుల ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న తనకు, కడప పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేయుచున్న భూపేష్ రెడ్డిల సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తాను స్థానికుడనని, ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటానని పులివెందుల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఆయా మండల ఇంచార్జిలు, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు , గుణకనపల్లె ప్రచార కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు విశ్వనాథరెడ్డి, దేవిరెడ్డి సంజీవరెడ్డి, ,భరత్‌కుమార్‌రెడ్డి, మద్దూరు వెంకట రామిరెడ్డి, మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బద్వేలులో పోలీస్ కవాతు

విశాలాంధ్ర - బద్వేలు : రాబోవు ఎన్నికలలో భాగంగా బద్వేల్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల బద్వేల్ మండలంలోని సమస్యాత్మక గ్రామాలు అయిన తిరువెంగలపురం, అబుసాహెబ్ పేట, ఉప్పతివారి పల్లె, పుట్టాయ పల్లె, గొడిగునురు, రాజుపాలెం మరియు బయనపల్లె గ్రామాల యందు సీఆర్పిఎఫ్ సిబ్బందితో కలిసి బద్వేల్ రూరల్ ఇన్స్పెక్టర్ బివి విక్రమసింహ్ బద్వేల్ రూరల్ ఎస్ఐ రవి కుమార్ వారి సిబ్బందితో పైన తెలిపిన గ్రామాల యందు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ప్రజలలో ఓటు హక్కు వినియోగం పై బరోసా, ఎన్నికలు ప్రశాం తంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించడమైంది.

15న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండల పరిధిలోని గ్రామాల వారీగా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని 15న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండలాభివృద్ధి అధికారి శివ మల్లేశ్వరప్ప పేర్కొన్నారు. ఈనెల 15 సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10:30 కు మండల సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని సమావేశానికి మండల అధ్యక్షులు వీరనారాయణరెడ్డి, మండల స్థాయి అధికారులు బి మఠం జడ్పిటిసి సభ్యులు రామ గోవిందరెడ్డి హాజరవుతారని గ్రామ పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు హాజరుకావాలని సమావేశంలో మండల ప్రత్యేక అధికారి సమక్షంలో తాగునీటి సమస్యలను పరిష్కరించే విధంగా పారిశుద్ధ్య పనులు పై, వ్యవసాయ శాఖ ఉద్యాన శాఖ ఉపాధి హామీ పథకం విద్య శాఖ సర్వ శిక్ అభియాన్, ఆరోగ్యశాఖ, పశు సంవర్ధకశాఖ, గృహ నిర్మాణ శాఖ, రవాణా సంస్థ, విద్యుత్ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ అభివృద్ధి, రహదారుల మరియు భవన శాఖ, పంచాయతీరాజ్ శాఖ, వెలుగు పథకం,మత్స్యశాఖ, అటవీ, దేవాలయ శాఖల వారిగా అధికారుల పని తీరుపై సమావేశాన్ని ఉంటుందని అన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గ పరిధిలో గురువారం ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ పర్వదినం అంటే ముస్లింలకు అత్యంత ప్రీతి. రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో నెలరోజుల పాటు ఉపవాస దీక్ష చేపడుతారు. ఉపవాస దీక్షలు విరమించిన అనంతరం పండుగ చేసుకుంటారు. ఒకరినొకరు ఈద్‌ముబారక్ అంటూ ఆలింగనం చేసుకుంటారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రాదులతో కలసి సహపంక్తి భోజనం చేశారు. ఎలాంటి ఆపదలు రాకుండా చూడాలని అల్లాను వేడుకున్నారు.

వైభవంగా పెద్ద పీరయ్య స్వామివారి ఆరాధన మహోత్సవాలు

విశాలాంధ్ర-(బ్రహ్మంగారిమఠం: మండల పరిధిలోని ముడమాల గ్రామ పంచాయతీలోని వెలిసివున్న శ్రీ శ్రీ సిద్దయ్య స్వాములవారి కుమారుడు పెద్ద పిరయ్య స్వామివారి ఆరాధన మహోత్సవాలను అంగరంగ వైభవంగా ప్రారంభమయినాయి. ప్రతిరోజు సుప్రభాత సేవలు అభిషేకాలు ప్రత్యేక పూజల కార్యక్రమాలను ఉగాది పండుగ పర్వదినాల సందర్భంగా మంగళవారం నుండి బుధవారం వరకు శ్రీ మద్దరావలయ విభూషణ విరాజ మనంబున, సజీవ సమాధి నిష్ఠ వహించియున్న దుష్ట నిగ్రహ శిష్టజన పరిపాలన శిఖరాల యం మండపం ప్రాకార మధ్య భూత భవిష్యత్ వర్తకాలని భక్తులకు తెలియజేసిన కాలజ్ఞానకర్త శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి తన శిష్యుడైన శ్రీ శ్రీ సిద్దయ్య స్వాముల వారి కుమారుడైన శ్రీ శ్రీ పెద్దపిరయ్య స్వాముల వారి ఆరాధన మహోత్సవాలలో ఘనంగా ఏర్పాట్లను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు భక్తులకు ప్రత్యేకంగా చలో పందిళ్ళు భక్తులను ఆకట్టుకుండే విధంగా విద్యుత్ అలంకరణ దీపాలు మంచినీరు సరఫరా ఏర్పాటు చేశారు భక్తులకు దర్శనమిచ్చారు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు అన్నదానం కార్యక్రమాలు బుధవారం ఉదయం తెల్లవారుజామునుండే ప్రత్యేక పూజలు నిర్వహించారు.

22న డాక్టర్ కుంచం నామినేషన్

విశాలాంధ్ర-పులివెందుల: ఈనెల 22వ తేదీ సోమవారం కడప కలెక్టరేట్ కార్యాలయంలో రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకట సుబ్బారెడ్డి కడప లోక్ సభ అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నారు. నామినేషన్ కార్యక్రమానికి సీమ నుంచి ప్రజలు విశేష సంఖ్యలో తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ రాయల సీమ ప్రజల ఆకాంక్ష మేరకు తాను కడప పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేయడానికి నిశ్చయించుకున్నానన్నారు. ఈ ఎన్నికలలో రాయలసీమ ప్రత్యేక రాష్ట్రమే ప్రధాన ఎజెండాగా ప్రచారం సాగిస్తానన్నారు. చాలాకాలం నుంచి రాయలసీమ ప్రత్యేక రాష్ట్రం కోసం అనేక ఉద్యమాలు చేపట్టానన్నారు. సీమ సమగ్రాభివృద్ధి చెందాలంటే ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కావాల్సిన చారిత్రక అవసరం ఉందన్నారు. ఢిల్లీ పెద్దలను ఢీకొట్టే వ్యక్తి తనకు ఉందన్నారు. పాలకుల అసమర్థ విధానాల వల్ల రాయలసీమ వెనుకబాటుతనాన్ని ఎదుర్కొంటుందన్నారు. రాయల సీమ వాణి హస్తినలో వినిపించా లంటే తమ వంటి ఉద్యమ నాయ కులు చట్టసభలకు వెళ్ళాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న ఎన్నిక ల్లో తనను ఎంపీగా తప్పకుండా గెలిపిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

దాదాపీర్‌కు ఘనసన్మానం

విశాలాంధ్ర-కాశినయన : మహాత్మ జ్యోతి రావు పూలే197 వ జయంతిని పురస్కరించుకుని రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్ ను పూలే ఉత్సవ కమిటీ సభ్యులు గురువారం కడప జిల్లా బద్వేల్ లో పూలే విగ్రహం వద్ద ఘనంగా సన్మానించారు. కమిటీ సభ్యులు బద్వేల్ గురుమూర్తి ఆధ్వర్యంలో గురువారం పూలే జయంతి వేడుకలు బద్వేల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో శ్రీ అవధూత కాశినాయన మండలం రెడ్డికొట్టాల ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యా యుడుదాదాపీర్ ను శాలువ,మెమెంటో తో ఘనంగా సత్కరించారు. 12 సంవత్సరా లుగా సెలవు పెట్టకుండా విధులు నిర్వహించడం, విధినిర్వహణలో నిమిషం నిబంధన పాటించడం, పూలే, సావిత్రి బాయి పూలేలను ఆదర్శంగా తీసుకొని నిరక్షరాస్యులైన మహిళల కొరకుపది సంవత్స రాల పాటురాత్రిబడి నిర్వహించడం తో పాటు పలుసామాజికసేవా కార్యక్ర మాల లో పాల్గొంటూ ఉపాధ్యాయ లోకానికిఆదర్శంగా నిలుస్తున్నం దుకు నిర్వాహకులు దాదాపీర్ ను సన్మానించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశం లో దాదా పీర్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి సన్మానం చేసినందుకు పూలే ఉత్సవ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పూలే,సావిత్రిబాయి పూలే దంపతులు విద్య,సామాజిక రంగాలలో చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకొని విధినిర్వహణ చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూలే ఉత్సవ కమిటీ సభ్యులు,పలువురు సామాజిక సేవకులు పాల్గొన్నారు.

పవిత్రమాసం రంజాన్

క్వారీ అబ్దుల్ సుబాన్

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రంజాన్ మాసం ముస్లిం సోద రులకు ఎంతో పవిత్ర మైన మాస మని ఈ మాసం లో ముస్లింలు సంపాదించిన నాలుగు భాగాల లో ఒక భాగాన్ని దానం చేయాలని ఇది మహమ్మద్ ప్రవక్త ఆదేశమని తద్వారా వారు స్వర్గానికి అర్హులు అని జామియా నూరుల్లా ట్రస్ట్ అధినేత క్వారీ అబ్దుల్ సుబాన్ అన్నారు. గురువారం స్థానిక నూరాబాద్‌లోని మదరసాలో ఆయన పేదలకు భోజన ప్యాకెట్లు, రవిక, నగదును పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున చుట్టుపక్కల గ్రామాల పేదలు హాజరైె నగదును , జాకెట్, భోజనం ప్యాకెట్లు తీసుకెళ్లారునీ సందర్భంగా సుబాన్ మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ అతిపవిత్రమైన మాసమని ఈ మాసంలో ముస్లిందరు నెలరోజుల పాటు వక్కపొద్దులు ఉండి దేవుని కృపకు పాత్రులు అవుతారని ఈ వక్క పొద్దుల ద్వారా మనిషి ఆరోగ్యకరంగా ఉంటాడని ఎవరు వక్కపొద్దులు ఉంటారో వారికి ఎలాంటి వ్యాధులు దరిచేరవని ముఖ్యంగా క్యాన్సర్ వ్యాధి దూరంగా ఉంటుందని ఐదు పూటలా నమాజ్, వక్కపొద్దులు చేయడం వలన క్యాన్సర్‌ను నివారించవచ్చని అందుకు ఉదాహరణ గల్ఫ్ దేశాల్లో ఎక్కడ కూడా క్యాన్సర్ హాస్పిటల్స్ లేవని ఆయన అన్నారు. ఈ ఐదుపూటల నమాజ్ వలన మనిషి పరిపూర్ణత చెంది శారీరకంగా, మానసికంగా ధృడంగా తయారవుతాడని తద్వారా మనిషికి మన శ్శాంతి, ఆత్మశాంతి అన్ని చేకూరుతాయని అలాగే దైవానుగ్రహం కూడా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన కుమారులు షఫీ, అబ్దుల్లా, జాఫర్, మౌలా, సుకూర్‌మియా, మత గురువులు, మతపెద్దలు, పేదలు హాజరయ్యారు.

ఘనంగా అవధూతేంద్ర స్వామి ఆరాధన మహోత్సవం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని పాతబస్టాండ్ దగ్గరలోని శ్రీ సద్గురు అవధూతేంద్ర స్వామి 46 వ ఆరాధన మహోత్సవ వేడుకల లో భాగంగా గురువారం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు జ్ఞాన మందిర కమిటీ గౌరవ అధ్యక్షులు, సుబ్రహ్మణ్యం, అధ్యక్షులు జివి రమణ లు తెలిపారు. ఈసందర్భంగా కేంద్ర జ్ఞాన మందిరం లో ఆయన మీడియా తో మాట్లాడుతూ అవధూతేంద్ర స్వామి కడప పాత బస్టాండ్ లో జీవించిన కాలంలో ఎన్నో అద్భుతాలు చేశారన్నారు. ఇక్కడే ఆయన జీవ సమాధి అయ్యి ఇప్పటికి 46 సంవత్సరాలు అయ్యిందన్నారు. ప్రతి సంవత్సరం మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈసంవత్సరం కూడా వైభవంగా నిర్వహిస్తూ నామన్ని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ ఆరాధన మహోత్సవం కార్యక్ర మంలో భక్తులందరూ పాల్గొని స్వామి సన్నిధిలో పాలు పంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామచంద్రయ్య, సెక్రెటరీ శేషాద్రి, ట్రెజరర్ చంద్ర, సీతారామయ్య, వేణుగోపాల్, శ్రీనివాసులు, పోతుల వెంకటరామిరెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ సందర్భంగా వస్త్రాల పంపిణీ

విశాలాంధ్ర-గాలివీడు: రంజాన్ పండగ పర్వ దినం సందర్భంగా బోరెడ్డిగారి పల్లె మాజీ సర్పంచ్ మహమ్మద్ రఫీ కుటుంబ సభ్యులు గ్రామంలోని మహిళలందరికీ వస్త్రాలను పంపిణీ చేశారు. వారి తండ్రి దివంగత పకీర్ సాబ్ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం రంజాన్ రోజు ఉచితంగా బట్టలను పంపిణీ చేయడం తమ ఆనవాయితీ అని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామంలోని గిరిజన తండా, బోరేడు గారి పల్లి, కస్పా,భక్కి రెడ్డి గారి పల్లి, గొందిపల్లి, తదితర గ్రామాలలోని మహిళలందరికీ దాదాపుగా 2000 వస్త్రాలను పంపిణీ చేశారు. అన్ని వర్గాల వారికి వస్త్రాలను పంపిణీ చేసినట్లు వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బోరేడు గారి పల్లి ఉపసర్పంచ్ మన్సూర్, మాలిక్ భాష పాల్గొన్నారు.

ముస్లిం మైనారిటీల సంక్షేమానికి జగన్ ప్రభుత్వం పెద్దపీట

విశాలాంధ్ర - సుండుపల్లె : రంజాన్ సంద ర్భంగా ముస్లిం సోదరులతో కలిసి సుండుపల్లె పట్టణంలోని ఈద్గాలో ప్రార్థనలు అజయ్ రెడ్డి నిర్వహిం చారు. శుభాల వసంతం రంజాన్ అని యర్రపురెడ్డి అజయ్ రెడ్డి పేర్కొన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా గురువారం సుండుపల్లె పట్టణంలోని ఈద్గాలో జరిగిన నమాజ్ ప్రార్థనలలో ముస్లిం సోదరులతో కలసి అజయ్ రెడ్డి పాల్గొన్నా రు. ఈ సందర్భంగా అజయ్ రెడ్డి మాట్లాడుతూ నెల రోజుల పాటు భక్తి శ్రద్ధలతో కఠోర ఉపవాస దీక్షలు ఉండి భక్తి శ్రద్ధలతో , సంతోషాలుతో పండుగ జరుపు కుంటున్నా రన్నారు. నమాజ్ ప్రార్థనలలో వేలాది మంది పాల్గొనడం హర్షనీయమన్నారు. ముస్లిం మైనారిటీల సంక్షేమానికి జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. అల్లా దయతో ప్రజలందరూ సుభిక్షంగా,సుఖ సంతోషాలతో జీవిం చాలని, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని,మత సామరస్యానికి ప్రతీకగా సుండుపల్లె నిలవాలని ఆయన ఆకాంక్షించారు. నమాజ్ ప్రార్థనల అనంత రం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపిన వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట నియోజకవర్గ నాయకులు అజయ్ రెడ్డి నమాజ్ ప్రార్థనల అనంతరం యర్రపురెడ్డి అజయ్ రెడ్డి ముస్లిం సోదరులును ఆలింగనం చేసుకుని శు భాకాంక్షలు తెలిపారు.

నామాల మరియమ్మకు సాయినాథ్ శర్మ నివాళి

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామాలలో నివాసం ఉంటున్న నామాల మరియమ్మ గురువారం ఉదయం ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కమలాపురం నియోజకవర్గ వైసిపి నేత కాశిభట్ల సాయినాథ్ శర్మ స్వగృహంలో మరియమ్మ మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి సంతాపం వ్యక్తపరిచారు. మరియమ్మ కుమారులను వారి కుటుంబ సభ్యులను సాయినాథ్ శర్మ పరామర్శించి, ఓదార్చి ధైర్యం చెప్పారు. మరియమ్మ మృతి చెందడం అత్యంత బాధాకరం, దురదృష్టకరం అని సాయినాథ్ శర్మ ఆవేదన వ్యక్త పరిచారు.

రంజాన్ వేడుకలలో పాల్గొన్న పుత్తా

విశాలాంధ్ర - కమలాపురం : నగరంలోని ముస్లిం మైనార్టీ నాయకులు రెడ్డి కరీం జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాషా ఆధ్వర్యంలో రంజాన్ వేడుకలు నిర్వహించారు. పుత్త నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిఠాయిని ఒకరినొకరు అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు, జేసీబీ సీజ్

విశాలాంధ్ర-చెన్నూరు : మండలంలోని పెన్నానదిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు, జేసీబీని పట్టుకొని సీజ్ చేసినట్లు సీఐ పార్థసారధి తెలిపారు. బుధవారం రాత్రి పక్కా సమాచారం రావడంతో పోలీసు సిబ్బందితో వెళ్లి రెవెన్యూ సిబ్బంది సహకారంతో పట్టుకున్నట్లు సీఐ తెలిపారు. ఈ దాడుల్లో రెండు ట్రాక్టర్లు, ఒక జేసీబీ పట్టుబడ్డాయి. పట్టుబడిన వాటిని పోలీసుస్టేషన్‌లో ఉంచడం జరిగిందని కేసు నమోదు చేసి పంచనామా రాసి తాహసీల్దార్ కు అప్పగించడం జరుగుతుందన్నారు. ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏదైనా అనుమతి ఉంటే తప్ప ఏ వాహనాల్లో కూడా ఇసుక తరలించడం నేరమని హెచ్చరించారు.

విందుకు హాజరైన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : రంజాన్ పండుగ సందర్భముగా పోరుమామిళ్ల నందు హబీబ్ భాష ఏర్పాటు చేసిన విందు కార్యక్రమములో బద్వేల్‌లో కరిముల్లా ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి బద్వేల్ నియోజకవర్గ వైసీపీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు బద్వేల్ మున్సిపాలిటీకి చెందిన 3వ వార్డు, 23వ వార్డు కౌన్సిలర్లు, బద్వేల్, గోపవరం మండలాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు

విశాలాంధ్ర -రాజంపేట: ప్రజల దాహార్తిని తీర్చేందుకు తమ వంతు సహాయంగా చలివేంద్రాలను ఏర్పాటు చేశామని రాజంపేట కేంద్రంగా పనిచేస్తున్న పాత్రికేయులు ఒక గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని బాటసారులకు దాహార్తిని తీర్చేందుకు బలిజపల్లి గంగమ్మ జాతర, రంజాన్ సందర్భంగా త్రాగునీరు, మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించడంతోపాటు వర్తమాన పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రజా శ్రేయస్సు కోసం తమ వంతు కృషి చేయాలన్నదే రాజంపేట పాత్రికేయుల లక్ష్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు బచోటి భాస్కర్, అశోక్ రెడ్డి,కళ్యాణ్, శ్రీహరి, నరసయ్య, మందా శివ, చౌడవరం నరసింహ, సునీల్, దుర్గయ్య, వెంకట సుబ్బయ్య, నరేష్,మధు సుధన్ తదితరులు పాల్గొన్నారు.

జయహో బిసి కార్యక్రమంలో పాల్గొన్న మండిపల్లి రాహుల్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: చిన్నమండెం మండలం, పడమటికోన మరియు కేశపురం గ్రామాలలో గ్రామ నాయకులు మరియు గ్రామస్తులు ఏర్పాటుచేసిన జయహో బిసి ల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా రాయచోటి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు మండిపల్లి రాహుల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బీసీలు 100% తెలుగుదేశం పార్టీతోనే ఉంటారని, బీసీల ఆత్మగౌరవాన్ని ఎప్పటికీ తగ్గనివ్వమని అన్నారు. తర్వాత సైకిల్??గుర్తుపై ఓటు వేసి రాయచోటి అసెంబ్లీ స్థానాన్ని రాజంపేట పార్లమెంట్ స్థానాన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అర్చన విద్యా సంస్థల చైర్మన్ మదన్మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసి భాస్కర, సుధా, మహబూబ్ మరియు గ్రామాల బీసీ నాయకులు టిడిపి కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక రంజాన్

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మత సామరస్యానికి ప్రతీక అయిన ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) వేడుకలను గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. మండలంలోని లక్కిరెడ్డిపల్లి, చింతకుంట వాండ్లపల్లి, పెద్దపల్లి, దిన్నేపాడు, పందిళ్ళపల్లి, దప్పేపల్లి లోని మసీదులలో ముస్లింలు సోదరులు భక్తి శ్రద్ధలతో ఘనంగా ప్రార్థనలు నిర్వహించు కున్నారు. నూతన దుస్తులు ధరించి చిన్నా పెద్దా కలుసుకొని ఈద్ ఉల్‌ఫితర్ తెలుపుకున్నారు. లక్కిరెడ్డిపల్లిలోని ఈద్గా మైదానంలో రంజాన్ ప్రార్థనల్లో ముస్లింలు వందలాదిగా పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు ముస్లిం మతపెద్దలు ప్రభుత్వ ఖ్వాజి అయిన ముక్తియార్ రంజాన్ విశిష్టత, మహమ్మద్ ప్రవక్త అల్లా అనుగ్రహంపై ప్రత్యేక సందేశమిచారు. రం జాన్ పర్వదినం దానా లు చేశారు. పరమత సహనం పాటించి అం దరితో సోదరభావంగా మెలగాలని సూచిం చారు. ఆత్మ సంతృప్తితో అల్లాను ప్రార్థిస్తే కష్టాలన్నీ తొలగి శుభం చేకూరుతుందని తెలిపారు. ప్రత్యేక ప్రార్థనల నిర్వహిం చారు. అనంతరం ముస్లింలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్ష లు తెలుపుకున్నారు. ప్రార్థనల అనంతరం ముస్లింలు గతిం చిన తమ కుటుంబ సభ్యుల సమాధుల వద్ద నివాళులర్పించారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతి రావు పూలే అని ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు విజయ భాస్కర్ పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 197 జయంతి సందర్భంగా లక్కిరెడ్డిపల్లిలో పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశా కిరణం సామాజిక న్యాయం కోసం పోరాటం చేసి బడుగుల ఆశాజ్యోతి గా నిలిచిన గొప్ప మహానుభావుడని ఆయన కొనియాడారు. బడుగులను చైతన్యవంతం చేసి విప్లవకారుడుగా పేరు ప్రఖ్యాతలు సంపాదించి భారతదేశంలోని గొప్ప నాయకుడిగా నిలిచిన వ్యక్తి పూలే అని కొనియాడారు. బడుగుల జీవితాలలో ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలలో వెలుగును నింపిన గొప్ప వ్యక్తి ఇలాంటి వ్యక్తులు స్ఫూర్తితో బడుగులు ముందు కు సాగాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి మండల విద్యాశాఖ అధికారి సెల్వ రాజు మాట్లాడుతూ పూలే గొప్ప సంఘసంస్కర్త, అభ్యుదయ భావాలు కలవాడని బడుగుల మార్గదర్శక సూత్రాలను బడుగుల జీవితాల్లో నింపిన గొప్ప వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో దప్పేపల్లి సర్పంచ్ కేశవయ్య, బీసీ సంఘం నాయకులు రవి, ఆచారి, అశోక్, బసయ్య, భాస్కర్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

14 ఏళ్ళు సీఎంగా ఉన్న చంద్రబాబు ప్రజలకు చేసింది ఏమీలేదు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సంబేపల్లి మండలం పిఎన్ కాలవ గ్రామం హరిజనవాడ, సంబేపల్లి గ్రామం మాధ వాండ్లపల్లి, రైతుకుంట గ్రామాల్లో దిన్నిమీదపల్లి, వొంగి మళ్ళవాండ్లపల్లి, రౌతుకుంట హరిజనవాడ లో జిల్లా బీసీ నాయకులు పర్యటిస్తూ అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ పథకాలు అందించాడు జగనన్న 99 శాతం హామీలను నెరవేర్చి మళ్లీ మీ ముందుకు వచ్చాడు జగనన్న మీరు వేసే ఓటు ఐదేళ్లలో మీ భవిష్యత్తును నిర్ణయిస్తుంది అన్నాడు జగనన్న జిల్లా బీసీ నాయకులు విజయభాస్కర్ మాట్లాడుతూ మీ ఇంట్లో మంచి జరిగితే మాకు ఓటేయండి అన్న నాయకుడు జగనన్న 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా ఉండి చంద్రబాబు నాయుడు నేను మీకు ఇది చేశాను నాకు ఓటు వేయండి అని అడిగే దమ్ము లేదు ఈనాడు... కానీ చంద్రబాబు నాయుడు వాలంటరీ వ్యవస్థలు పెట్టినప్పుడు వాలంటీ ఉద్యోగం ఎందుకు గోనె సంచులు మోసే ఉద్యోగం అది అన్నాడు మగవాళ్ల లేని టైంలో వచ్చి వాలంటీర్లు తలుపు తడతాడు అన్నారు పింఛన్లు ఇచ్చేటప్పుడు చేయి పట్టుకుంటారు అన్నారు పింఛన్లు ఇచ్చేది 60 ఏళ్ళు నిండిన వారికి 20 ఏళ్ళు వారు ..20 ఏళ్ళు ఉన్న అబ్బాయి చేయి పట్టుకుంటాడా, వాలంటరీ తన నానమ్మ వయసు, అమ్మ వయసు, అమ్మమ్మ వయసు, ఉంటుంది ...ఇంత నీచంగా మాట్లాడా రు నాడు చంద్రబాబు నాయుడు ఆయనకు తోడు పవన్ కళ్యాణ్ కూడా మాట్లాడాడు ఎన్నో రకాలు గా వాలంటరీ వ్యవస్థను తప్పు బట్టి ఈరోజు మళ్లీ ఎలక్షన్లు వస్తున్నాయని మళ్లీ పొగుడుతున్నారు 5000 కాదు పదివేల రూపాయలు ఇస్తాను అంటున్నాడు మరి ఇంత ఆలోచిం చినా నాయకుడివి మరి కోర్టుకెళ్లి వాలంటరీ వ్యవస్థను రద్దు ఎందుకు చేయవచ్చారు దానివల్ల ఇబ్బంది పడుతున్నది ఎవరు అవ్వా తాతలు కాదా వికలాంగులు కాదా వితంతువుల కాదా మరి ఈరోజు ఏ మొహం పెట్టుకొని మళ్ళీ వాలంటీర్లు నేను పదివేలు ఇస్తాను అని చెప్తున్నాడు చంద్రబాబు నాయుడికి కొంచెం అయిన సిగ్గుండాలి అంటున్నారు గ్రామాల్లో మహిళలైతేనేమీ వృద్ధులైతేనేమి చంద్రబాబు నాయుడికి ఐదేళ్ల ప్రజలు కనపడరు. ఎలక్షన్లు వస్తున్నాయి అనంగా ఆ సమయం లో మాత్రమే కనబడతా రు. రాజకీయ పబ్బం గడుపుకోవడానికి మాత్రమే కల్లిబొల్లి కబుర్లు చెబుతాడు నాయనా చంద్రబాబు నీ పథకాలు వద్దు నువ్వు వద్దు అంటూ చేతులెత్తి దండం పెడుతున్నారుఅవ్వతాతలు అక్క చెల్లెమ్మలు అని తెలిపారు.

... షర్మిలమ్మ ప్రసంగంపైనే

(మొదటి పేజీ తరువాయి) పర్యటనలో పులివెందుల పట్టణంలో శుక్రవారం సాయంత్రం షర్మిలారెడ్డి ప్రసంగించనున్నారు. సొంత నియోజకవర్గమే కాకుండా సొంత పట్టణంలో ఆమె ఉపన్యాసం ఎలా ఉండబోదు తుందోనంటూ ప్రజలు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. వేంపల్లె, వేముల, పులివెందుల, లింగాల, సింహాద్రిపురం పర్యటనలో షర్మిలారెడ్డి ప్రసంగం ఎలా ఉంటుందో వేచిచూద్దాం.

రోడ్డుపై స్పృహ తప్పి పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-గాలివీడు : రోడ్డుపై నడుస్తూ స్పృహ తప్పి క్రింద పడి వెలిగింటి రెడ్డప్ప(55) మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు మండ లంలోని గోరాన్ చెరువు గ్రామానికి చెందిన మృతుడు గురువారం గాలివీడు గేటు నాలుగురోడ్ల కూడలి వద్ద ఓ దుకాణం నుండి బయటకు వస్తూ రోడ్డుపైకి రాగానే ఒక్కసారిగా స్పృహతప్పి కుప్ప కూలిపోయాడు. వెంటనే 108 వాహనంలో స్థానిక ప్రభుత్వ ఆసు పత్రికి తరలించగా అప్పటికే రెడ్డప్ప మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు.

ఎన్నికల విధుల్లో భాగంగా ముమ్మర తనిఖీలు

విశాలాంధ్ర - సుండుపల్లి : ఎన్నికల విధుల్లో భాగంగా స్పెషల్స్ స్క్వాడ్ అధికారులు పలు ప్రాంతాలలో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. మండల కేంద్రానికి సమీపంలోని తిమ్మసముద్రం మర్రిచెట్టు వద్దా పీలేరు రోడ్డు గుండ్లపల్లి రహదారితో పాటు పలు ప్రాంతాలలో ఎన్నికల తనిఖీ అధికారుల బృందం వాహనాలలో నీ డాష్ బోర్డులు సీటు కింద డిక్కీ భాగాలను ఎత్తి తనిఖీలు నిర్వహించారు. మర్రిచెట్టు వద్ద బస్సుల్లో బ్యాగులు అట్టపెట్టెల లో తనిఖీలు నిర్వహించారు. అనుమానం ఉన్న ప్రతి చోటా తనిఖీలు నిర్వహించి అక్రమ నగదు తో పాటు మద్యం పై తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో సుండుపల్లి మండల టీం ఒకటి బృందంలోని అధికారి యువ పి ఆర్ డి సురేష్ బాబు ఏ ఆర్ఎస్ ఐ నారాయణ హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ నాయక్ సిబ్బంది పాల్గొన్నారు.

విందులో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రంజాన్ పండుగ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష ఇచ్చిన విందులో ఎంఎల్ఎ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచుల సంఘ జిల్లా అధ్యక్షుడు చిదంబర్ రెడ్డి, రాయచోటి జెడ్పిటిసి వెంకటేశ్వర రెడ్డి, లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మండల బిసి నాయకుడు పల్లపురమేష్,గాలివీడు వైస్ ఎంపిపి మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి, సంబేపల్లె మండల జె సి ఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డి, ఎంపిటిసి శ్రీధర్ రెడ్డి, బిసి సెల్ విజయభాస్కర్, సుగవాసి శ్యామ్, కొత్తిమీర ప్రసాద్ లతోపాటు కౌన్సిలర్లు, మైనారిటీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్

(మొదటి పేజీ తరువాయి) అవసరమని గుర్తుచేశారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైకాపా ఎంపీ అభ్యర్థి అవినాష్‌రెడ్డిని చిత్తుగా ఓడించాలని జగన్ సొంత చెల్లెళ్లే పిలుపునివ్వడం జరిగిందని గుర్తుచేశారు. జగన్ సొంత చిన్నాన్నను హత్య చేసిన అవినాష్‌రెడ్డికి పార్లమెంటుకు అభ్యర్థిత్వం ఎలా కట్టబెడతారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నేతలు ప్రసంగించిన సమయంలో సభికుల నుండి పెద్ద ఎత్తున హర్షాతిరేకాలు వ్యక్తమ య్యాయి. మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి పదే పదే ప్రశ్నలు సంధిస్తూ సభికుల నుండి సానుకూల సమాధానాలు రాబట్టారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి, జనసేన కన్వీనర్ దేరంగుల జగదీష్ కూడా ప్రసంగించారు. కార్యక్రమంలో చదిపిరాళ్ళ జయరామిరెడ్డి, చదిపిరాళ్ళ రామాంజులరెడ్డి, చదిపిరాళ్ళ శివనారాయణరెడ్డి, చదిపిరాళ్ళ రాజేష్‌రెడ్డి, టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్రానికి చంద్రబాబు పాలన అవసరం

ఎంపీ ఎమ్మెల్యేను గెలిపించాలని విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-అట్లూరు : ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనతో ప్రజలు విసిగించిపోయారని రాష్ట్రానికి చంద్ర బాబు పాలన అవసరమని గురువారం మండలంలోని వేము లూరు గ్రామ పంచాయతీలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బద్వేల్ నియోజకవర్గం ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థిగా బొజ్జ రోశన్న ముఖ్యఅతిథిగా హాజరై ప్రతి కుటుంబాన్ని పలకరిస్తూ అట్లూరు ఎంపిపి ఇంచార్జ్ పోతిరెడ్డి. రెడ్డయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి, బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రిషికేశవల ఆధ్వర్యంలో కరపత్రాలు పంచుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అవసరం గురించి వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో బద్వేల్ అసెంబ్లీ అభ్యర్థి అయిన నాకు కమలం గుర్తుపై, కడప ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డికి సైకిల్ గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు. ముఖ్యంగా యువతకు ఉపాధి కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బిజెపి నాయకులు కొల్లు వెంకటసుబ్బారెడ్డి, పొత్తపి నరసింహ, ఈశ్వర్ రెడ్డి, గంగిరెడ్డి, మాజీ సర్పంచ్ కుప్పయ్య, వరదరాజు పల్లె చంద్రారెడ్డి, పుల్లారెడ్డి, అల్లం వెంకటసుబ్బయ్య, గురు ప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ పాల కొండుగోపాల్ రెడ్డి , కాసల . టైలర్ ఐవారయ్య, చందువాయి రాము తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జరిగిన ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని దందు లో వెలసిఉన్న చారిత్రాత్మకమైన మురాదియ షాహి ఈద్గా లో ఉదయం 10:45 గంటలకు ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థ నలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్థాన ఏ మురాదియ ఖలీఫా, మురాదియ షాహి ఈద్గా నాయబ్ ఇమామ్ ఓ ఖతీబ్ సయ్యద్ షా మొహమ్మద్ అక్మల్ పీరా మురాది సాహెబ్ పండగ గురించి ఆధ్యాత్మిక సందేశాలు ఇచ్చారు. అనంతరం ముస్లిం సోదరులు కలిసి ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకు న్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసరెడ్డి, ఎం.డి. హెచ్ గ్రూప్స్ అధినేత ఎస్.ఎం.డి నవీద్ మురాదియ షాహి ఈద్గా లో ఘనంగా జరిగిన ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనలు కడప నగరంలోని దందు లో వెలసిఉన్న చారిత్రాత్మకమైన మురాదియ షాహి ఈద్గా లో ఉదయం 10:45 గంటలకు ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్థాన ఏ మురాదియ ఖలీఫా, మురాదియ షాహి ఈద్గా నాయబ్ ఇమామ్ ఓ ఖతీబ్ సయ్యద్ షా మొహమ్మద్ అక్మల్ పీరా మురాది సాహెబ్ పండగ గురించి ఆధ్యాత్మిక సందేశాలు ఇచ్చారు. అనంతరం ముస్లిం సోదరులు కలిసి ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసరెడ్డి, ఎం.డి. హెచ్ గ్రూప్స్ అధినేత ఎస్.ఎం.డి నవీద్, అప్సర్ ఖాన్, జిలానిబాషా, డా. షేక్ రబ్బాని, ఖాజా పీర్, జియాఉద్దీన్, పలువురు రాజకీయ నాయకులు, ముస్లిం ప్రముఖులు, అత్యధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు.పలువురు రాజకీయ నాయకులు, ముస్లిం ప్రముఖులు, అత్యధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు.

ముస్లిం మైనారిటీల సంక్షేమానికి జగన్ ప్రభుత్వం పెద్దపీట: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటి: శుభాల వసంతం రంజాన్ అని ఎంఎల్ ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. రంజాన్ పర్వ దినం సందర్భంగా గురు వారం రాయచోటి పట్టణం లోని ఈద్గాలో జరిగిన నమాజ్ ప్రార్థనలలో ముస్లిం సోదరులు తో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూనెల రోజుల పాటు భక్తి శ్రద్దలతో కఠోర ఉపవాస దీక్షలు ఉండి నేడు భక్తి శ్రద్దలతో , సంతోషాలుతో పండుగ జరుపుకుంటున్నా రన్నారు. నమాజ్ ప్రార్థనలలో వేలాది మంది పాల్గొనడం హర్షనీ యమన్నారు.ఈద్గాలో ప్రార్థనల సౌకర్యార్థంఏర్పాట్లు చేసిన ఈద్గా కమిటీ, మున్సిపల్, ఇతర శాఖల అధికా రులు, సిబ్బందికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముస్లిం మైనారిటీల సంక్షేమానికి జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు.అల్లా దయతో ప్రజలందరూ సుభిక్షంగా, సుఖ సంతోషాలతో జీవించాలని, నూతన రాయచోటి అన్నమయ్య జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, మత సామరస్యానికి ప్రతీకగా రాయచోటి నిలవాలని ఆయన ఆకాంక్షించారు.

ఈద్ ముబారక్ బయ్యా...: నమాజ్ ప్రార్థనల అనంతరం శ్రీకాంత్ రెడ్డి ముస్లిం సోదరులును ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు.మత పెద్దలనుంచి శ్రీకాంత్ రెడ్డి ఆశీర్వాదం తీసు కున్నారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ ఫయా జుర్ రెహమాన్, సీనియర్ నాయకులు బషీర్ ఖాన్, జమాల్ ఖాన్, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్,మాజీ జెడ్ పి కో ఆప్షన్ సభ్యుడు అలీ నవాజ్, జాకీర్, ఫయాజ్ అహమ్మద్, షబ్బీర్ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తబ్రేజ్ ఖాన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలిమి హారూన్ బాష,సాదిక్ అలీ, రియాజ్, ఎస్ పి ఎస్ రిజ్వాన్, అల్తాఫ్,రౌనక్, పార్టీ పట్టణ అధ్యక్షుడు రియాజుర్ రెహమాన్, పట్టణ జె సి ఎస్ కన్వీనర్ నవరంగ్ నిస్సార్, అన్నా సలీం,ఇర్ఫాన్, గౌస్ ఖాన్ ,జి ఎం డి ఇర్షాద్,జి ఎం డి ఇమ్రాన్,మాజీ జెడ్ పి టి సి హసన్ బాష, మాజీ కో ఆప్షన్ జాఫర్ అలీ ఖాన్,కో ఆప్షన్ హజరత్ ఖాదర్ వలీ,పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు కొత్తపల్లె ఇంతియాజ్, నవాజ్ క్రిష్, సున్నా, అబుజర్, నవాజ్, మాజీ కౌన్సిలర్ ఆనంద్ రెడ్డి, ఫైరోజ్ ,వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, ముదిరాజ్ యువసేన జిల్లా అధ్యక్షుడు విక్కీ దేవేంద్ర,జావీద్,అమీర్ తదితరులు పాల్గొన్నారు.

75 కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-యర్రగుంట్ల : వీరపునాయునిపల్లె మండల పరిధిలోని తలపనూరు, ఉరుటూరు గ్రామాలలో కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ తెదేపా అభ్యర్థి పుత్తా చైతన్యరెడ్డి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి గడప వద్దకు వెళ్లి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని వినతి చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ వైసీపీ అసమర్థ పాలనను వివరిస్తూ ముందుకు సాగారు. ఆయా గ్రామాలలో నేతలకు సాదర స్వాగతం లభించింది. పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలోని సూపర్‌సిక్స్ పథకా లను ఈ సందర్భంగా వారు ప్రజలకు వివరించారు. పథకాల ద్వారా చేకూరు లబ్ధిపై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా బసిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన 55 కుటుంబాలు ఉరుటూరు గ్రామానికి చెందిన 20 కుటుంబాలు తెదేపా తీర్థం పుచ్చు కున్నాయి. వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానిం చారు.పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని నేతలు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన శ్రేణులు పాల్గొన్నారు.

పేదరికం లేని సమాజ నిర్మాణమే రంజాన్ ఆశయం

విశాలాంధ్ర-మదనపల్లె రూరల్ : పేదరికం లేని సమాజ నిర్మాణమే రంజాన్ పండుగ ఆశయమని స్థానిక జామియా మసీదు ఇమాం మౌలానా జలాలుద్దీనాసాహెబ్ పేర్కొన్నారు. మదనపల్లెలో గురువారం ఉదయం ఈద్-ఉల్-ఫితర్ పండుగను ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్దలతో జరుపుకు న్నారు. ఇందులో భాగంగా స్థానిక నక్కలదిన్నెలోని ఈద్గా మైదానంలో ప్రత్యేక సామూహిక ప్రార్థనలు జరిగాయి. ఈ సందర్భంగా మౌలానా జలాలుద్దీన్ సాహెబ్ ధార్మికోపన్యాసం చేశారు. రంజాన్ మాసంలో చేపట్టే జకాత్, ఫిత్రా, సదఖాలు పేదలకు తోడ్పాడాలన్నారు. రంజాన్ స్ఫూర్తిని జీవితాంతం కొనసాగించాలని తద్వారా ఓ ఆదర్శ సమాజ నిర్మాణంలో తమ వంతు బాధ్యతను నిర్వహించాలని కోరారు. ఇస్లాం శాంతిని కోరుకుంటుందని, ప్రతి ఒక్కరూ శాంతియుత జీవన విధానాన్ని అలవర్చు కోవాలన్నారు. తమ మతాలు, ఆచారాలను పాటిస్తూనే ఎదుటివారి త్యాసాలను గౌరవించాలన్నారు. చెపుతోందని, పొత్తులో భాగంగా టీడీపీ దానికి అనుకూలంగా ఓటువేసే పరిస్థితి ఉందన్నారు. ఈ బిల్లును వైఎస్సార్ సీపీ తొలి నుంచి వ్యతిరేకిస్తుందని, ఇదే కాకుండా మైనారిటీ వ్యతిరేక బిల్లులన్నింటికి వైఎస్సార్ సీపీ ఎప్పటికీ మద్దతు తెలపదన్నారు. టీడీపీకి ఓటువేస్తే మైనారిటీ వ్యతిరేక బిల్లులకు ఓటువేసినట్లేనని ముస్లిం సోదరులు తెలుసుకోవాలన్నారు. సమావేశంలో మదనపల్లె వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్, దేశాయిప్పారెడ్డి, మాజీ అక్బర్ వలిల్లాహిల్లాష్ అనే ప్రత్యేక తక్బీర్ను పఠిస్తూ ఈద్ గా మైదానానికి వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ఖబ్రస్థానకు వెళ్లి పూర్వీకుల ఆత్మశాంతి కోసం ప్రార్థనలు చేశారు.

నేడు శ్రీ కోదండరామస్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో ఏప్రిల్ 12వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఆలయంలో ఏప్రిల్ 17 నుండి 25వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా ఏప్రిల్ 12న తెల్లవారు జామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలుపుతారు. అనంతరం ఉదయం 8 నుండి 11.30 గంటల వరకు ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుం ది. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రమిశ్రమాన్ని ఆల యం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంత రం భక్తులను దర్శనానికి అనుమతిస్తారు.

13న పసుపు దంచే కార్యక్రమం : ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి ఆల యంలో శనివారం ఉదయం పసుపు దంచే కార్యక్రమం చేపట్టనున్నారు. ఏప్రిల్ 17న ప్రారంభము కానున్న శ్రీరామనవమి ఉత్స వాల్లో భాగంగా ఏప్రిల్ 22వ తేదీ అత్యంత వైభవంగా జరిగే శ్రీ సీతారాముల కళ్యాణం లో ఈ పసుపును వినియోగిం చనున్నారు.

..పూలే మార్గం ఆదర్శనీయం

(మొదటి పేజీ తరువాయి) అభ్యున్నతికి అనేక సంస్కర ణలకు మూలాలుగా నిలిచారని కీర్తించారు. కుల సచివులు ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య మాట్లాడు తూ.. పూలే సంఘ సేవకుడు, ఆలోచనా పరుడు, సంఘ సంస్కర్త అని కొనియాడారు. మహిళల సాధికారత, వారి విముక్తి కోసం ఆయన కృషి చేశారన్నారు. ప్రధాన ఆచార్యు లు ఎస్. రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనలో పూలే కృషి గొప్పదన్నారు.

తుంగాతో ఎంపీ అవినాష్ భేటీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎన్నికల ప్రచా రంలో భాగంగా ఇక్కడికి వచ్చిన కడప ఎంపీ, పార్లమెంటు వైసీపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి పురపాలిక 5వ వార్డు కౌన్సిలర్, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ తుంగా వెంకట రామిరెడ్డి ఇంటికి వెళ్లి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఎంపీ అవినాష్ వెంట స్థానిక ఎమ్మెల్యే, జమ్మలమడుగు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.సుధీర్‌రెడ్డి కూడా ఉన్నారు. తుంగా వీరిని పూలమాలలు, దుశ్శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎన్నికల వాతావరణంపై వీరి మధ్య చర్చ జరిగినట్లు తెలిసింది. అలాగే మాజీ మంత్రి, శాసనమం డలి సభ్యులు పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి కూడా తుంగాతో చర్చించారు. ఈ కార్యక్ర మంలో ఆరవ వార్డు కౌన్సిలర్ నాగిరెడ్డి కూడా ఉన్నారు. అంతకుముందు అవినాష్, సుధీర్‌రెడ్డి పట్టణంలోని పలువురి ఇళ్ల వద్దకు వెళ్లి వైసీపీ శ్రేణులను కలిశారు.

బహుజన బాంధవుడు మహాత్మా పూలే

విశాలాంధ్ర-మదనపల్లి: భారతదేశంలో మెజార్టీ ప్రజలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా వర్గాల విముక్తి కోసం తుదిశ్వాస వరకూ అలుపెరుగని పోరాటం చేసిన బహుజన బాంధవుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని, ఆయన 197వ జయంతి వేడుకలో బాస్ మరియు వీసీకే నేతలు కొనియాడారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు భారతీయ అంబేద్కర్ సేన బాస్ మరియు వీసీకే పార్టీ సంయుక్తంగా వేడుకలు నిర్వహించాయి.

రంజాన్ ప్రజల బ్రతుకుల్లో సుఖ సంతోషాలు నింపాలి:ఎమ్మెల్యే చింతల

విశాలాంధ్ర-పీలేరు :-పవిత్ర ఖురాన్ గ్రంథ అవతరణ, ఉపవాస దీక్షలతో కూడిన రంజాన్ పర్వదినం ప్రజల బ్రతుకుల్లో సుఖ సంతోషాలు నింపాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం స్థానిక ముస్లిం మైనారిటీలకు ఆయన రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహమ్మద్ మహా ప్రవక్త బోధనలు, జీవితం అందరికీ అనుసరణీయమని , ప్రజలు ప్రవక్తల మార్గాన్ని అనుసరించి వారి సుగుణాలను అలవర్చుకోవాలన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలతోపాటు నియోజకవర్గ ప్రజలపై అల్లాహ్ అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, వైసీపీ మైనారిటీ నాయకులు సైపుల్లా,వీఏ ఇలియాజ్,జౌహర్ , అలీ అన్సర్, అష్ఫు పాల్గొన్నారు.

పీలేరులో వివిధ సంఘాల ఆధ్వర్యంలో

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

విశాలాంధ్ర- పీలేరు: -పీలేరులో బహుజన సంక్షేమ మరియు బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన మహాత్మా జ్యోతిరావు పూలే 197 వ జయంతి వేడుకలు జరిగాయి.కుల వివక్షకు వ్యతిరేకంగా సమ సమాజం కోసం పోరాడిన, బహుజన తత్వవేత్త సామాజిక దార్శనికుడు, మహాత్మా జ్యోతిరావు పూలే 197 వ జయంతి ని పురస్కరించుకుని బహుజన సంక్షేమ మరియు బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం అర్పించి దేశానికి పూలే అందించిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా రిటైర్డ్ రైల్వే ఇంజనీర్ పోతయ్య,రిటైర్డ్ డీఎస్పీ రామచంద్ర,జిల్లా అధ్యక్షులు బలరాం,జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రాజు లు మాట్లాడుతూ వర్ణ వివక్షను రూపుమాపడం కోసం,దళిత బహుజన మహిళా వర్గాల అభ్యున్నతి కోసం,మహాత్మా పూలే ఆచరించిన కార్యాచరణ మహోన్నతమైనదని, కుల, లింగ వివక్షకు తావులేకుండా, విద్య, సమానత్వం ద్వారానే సామాజిక ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయనే మహాత్మాపూలే ఆలోచన విధానాన్నే స్ఫూర్తిగా నేటి పాలకులు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. అదేవిధంగా బహుజనుల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే గారి జయంతిని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాజేంద్ర ప్రసాద్,ఎన్టీఆర్ నఫీస్, రవికుమార్, రామచంద్ర, చంగల్రాయుడు, రామయ్య, సుబ్రహ్మణ్యం, మహేష్, అంజి, నాగరాజా, రమణ,మురళి,గిరిబాబు,భారత్,దేవేందర్, చంద్రమౌళి ఆచారి,శివ తదితరులు పాల్గొన్నారు.

పీలేరు మాలమహానాడు సంఘ ఆధ్వర్యంలో......

పీలేరు మాలమహానాడు మండల అధ్యక్షులు గుండ్లూరు రవీంద్ర ఆధ్వర్యంలో చదువుల తండ్రి సామాజిక సంస్కర్తల దార్శనికుడు మహాత్మ జ్యోతిరావ్ పూలే 198వ జయంతిని స్థానిక వ్యవసాయ మార్కెట్ కూడలిలో గల జ్యోతిరావ్ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్,యం.ఆర్.పి.యస్ పీలేరు నియోజకవర్గ ఇంచార్జి గండికోట వెంకటేష్,ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు బుక్కె హరినాయక్,భారతీయ అంబేద్కర్ సేనా పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు ఎర్రబల్లి మల్లికార్జున,జిల్లా నాయకులు ముల్లంగి క్రిష్ణయ్య,పీలేరు మాలమహానాడుసీనియర్ నాయకులు రామసపు ద్వారకనాథ్,మండల ఉపాధ్యక్షులు గుర్రం లోఖనాదం,మండల ప్రచార కార్యదర్శి టముకు ప్రభ తేజ,మండల సహాయ కార్యదర్శి డి.వి.రమణ, మండల అధికారి ప్రతినిధిమద్దెలహరిబాబు,కార్యనిర్వాహక సభ్యులు పల్లం సురేంద్ర తదితరులు పాల్గొన్నారు

మహాత్మ జ్యోతిరావ్ పూలే ఆశయాలను కొనసాగిద్దాం...

పీలేరు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చదువుల తండ్రి సామాజిక సంస్కర్తల దార్శనికుడు మహాత్మ జ్యోతిరావ్ పూలే 198వ జయంతిని స్థానిక వ్యవసాయ మార్కెట్ కూడలిలో గల జ్యోతిరావ్ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సామాజిక విప్లవకారుడు జ్యోతిరావ్ గోవిందరావు పూలే దేశంలో అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు,మహిళోద్ధరణకు కృషిచేసారు,సమాజంలో సగభాగమైన మహిళలు అభివృద్ధి చెందకుండా సమాజం అభివృద్ధి చెందదని భావించారు అందుకే స్త్రీలు విద్యావంతులు కావాలని భావించి దేశంలో తొలి బాలిక పాఠశాలను ప్రారంభించారు సత్యశోధన మండలి ఏర్పాటు చేసి ప్రజల తరుపున ప్రశ్నించే గొంతుకయ్యారని సామాజిక సమానత్వం సమరసత కోసం కృషి చేసిన మహాత్మ జ్యోతిబా పూలే ఆలోచనలను ఆచరిస్తూ అయన ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్,యం.ఆర్.పి.యస్ పీలేరు నియోజకవర్గ ఇంచార్జి గండికోట వెంకటేష్,ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు బుక్కె హరినాయక్,భారతీయ అంబేద్కర్ సేనా జిల్లా నాయకులు ముల్లంగి క్రిష్ణయ్య, నియోజకవర్గ నాయకులు మల్లికార్జున ,పీలేరు మాలమహానాడుసీనియర్ నాయకులు ద్వారకనాథ్, లోఖనాదం, ప్రభు తేజ, డి.వి.రమణ,మద్దెల హరిబాబు,కార్యనిర్వాహక సభ్యులు పల్లం సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

కె.వి పల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దళిత ప్రజా సంఘాలు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు.సంయుక్తంగా

మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతిని పురస్కరించుకొని కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించు కోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంటరానితనాన్ని రూపుమాపటానికి కృషి చేసిన సామాజిక సంస్కర్త మహిళ విద్యాభివృద్ధికి మార్గదర్శి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలోదళిత సీనియర్ నాయకులు ముల్లంగి . చంద్రయ్య,ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దొడ్డి సురేష్ తెలుగుదేశం పార్టీ ఎస్సీ నాయకులు ఈ పూరి ఆంజనే యులు తెలుగుదేశం పార్టీ కె.వి పల్లి మండల యూత్ ,కన్వీనర్ ధనంజయ టీడీపీబీసీ నాయకులు తువపల్లి నాగరాజా విశ్వనాథ రాజు జిల్లేడు మందరెడ్డప్ప,నాగేశ్వర,నాగ ముని,కేశవ,బిజెపి జిల్లా కార్యదర్శి గుణ శేఖర్,దళిత యువ నాయకులు అశోక్ సామ్రాట్ ,శేషాద్రి బాబు నాగరాజు విద్యార్థి నాయకుడు ముల్లంగి .ధన కుమార్, టీడీపి ఎస్సీ నాయకులు హరి,తూపల్లి వెంకటేష్,ఈశ్వర,మైనార్టీ మదర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్

విశాలాంధ్ర- గుర్రంకొండ: ముస్లింల పవిత్ర మాసం రంజాన్ నెల నేటితో ముగియడంతో భక్తిశ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్ నిర్వహించారు. 30 రోజులపాటు కఠోర ఐదుసార్లు నమాజు పవిత్ర ఖురాన్ పట్టణం తరావి పాటించారు గురువారం ఉదయాన్నే వాడ వాడల నిర్వహించారు కొత్త బట్టలు ధరించి అల్లాను ప్రార్థించారు. ఆత్మీయతగా ఈద్ ముబారక్ తెలుపుకొని సంప్రదాయపకారం ప్రత్యేక వంటకాలను హిందూ ముస్లిం సోదరులు విందులను ఏర్పాటు చేశారు.

భారతజాతి గర్వించదగ్గ నాయకుడు జ్యోతిరావు పూలే

విశాలాంధ్ర-మదనపల్లి : తంబలపల్లి నియోజకవర్గం అంగళ్లు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ జ్యోతిరావు పూలే చిత్ర పటానికి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ గర్వ దగ్గ నాయకుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్,పార్లమెంట్ బీసీ సెల్ అధికార ప్రతినిధి సదాశివ,కేసే రామచంద్ర, తెట్టు ఉప సర్పంచ్ భాస్కర్, పార్లమెంట్ బీసీ సెల్ కార్యదర్శి. సూరి,లక్ష్మున్న, జీవ రత్నం, హరి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

దుర్మార్గపు శక్తులు నరకంలో నిగ్రహించబడమే రంజాన్

విశాలాంధ్ర- పీలేరు:- రమజాన్ మాసంలో , దుర్మార్గపు శక్తులు నరకంలో నిగ్రహించ బడతాయని, దుష్టశక్తుల నుండి రక్షణ కల్పిస్తాయని అనుచరులు దృఢమైన నమ్మకాన్ని కలిగి ఉంటారు. ఈ పవిత్రమైన కాలం లోతైన భక్తి, ఆధ్యాత్మిక శుద్ధీకరణ మరియు విశ్వాసులకు విశ్వాసం యొక్క పునరుద్ధరణ సమయం అవుతుందని మత గురువు శిక్షి మహమ్మద్ అలీ షా పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో స్వల్ప వ్యత్యాసాలను ప్రదర్శించవచ్చు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సౌదీ అరేబియా మరియు యునైటెడ్ స్టేట్స్ వంటి దేశాలు మార్చి 11న రంజాన్‌ను ప్రారంభించే అవకాశం ఉంది. దీనికి విరుద్ధంగా, భారతదేశం, బంగ్లాదేశ్ మరియు ఈజిప్ట్ వంటి దేశాలు మార్చి 12న ప్రారంభాన్ని గమనించవచ్చును అని అన్నారు. ముస్లింలు క్రీ.శ. 610లో రంజాన్‌లో ప్రవక్త ముహమ్మద్‌తో సంభాషించారని నమ్ముతారు. మతపరమైన గ్రంథాల ప్రకారం, ముస్లింలు కూడా రంజాన్ సమయంలో, అన్ని దెయ్యాలు నరకంలో గొలుసులతో బంధించబడి, అల్లాహ్‌కు ప్రార్థనలో నిమగ్నమైన వారికి ఇబ్బంది లేని వాతావరణాన్ని నిర్ధారిస్తాయి. జన్నా (స్వర్గం) యొక్క ద్వారాలు తెరవబడినట్లు చెప్పబడింది, అయితే జహన్నమ్ (నరకం) యొక్క ద్వారాలు రాక్షసులతో పాటు తాళం వేసి ఉంటాయని అన్నారు.అనంతరం ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు చేశారు. ఈ మేరకు పీలేరు అర్బన్ సీఐ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందో బస్త్ ఏర్పాటు చేశారు.

పుట్టా సమక్షంలో టీడీపీలో పలువురి చేరిక

విశాలాంధ్ర – మైదుకూరు : ఖాజీపేట మండలం రావులపల్లె గ్రామానికి చెందిన గంగవరం ఆదినారాయణ రెడ్డి (బాబు) వారు అనుచర వర్గం సుమారు 200 కుటుంబాలు మైదుకూరు నియోజకవర్గం టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగినది. భారీగా గురువారం డీఎల్ యువసేన మరియు రావులపల్లి గ్రామ ప్రజలు పుట్టా సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగినది. వారందరికీ పార్టీ కండువా వేసి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించడం జరిగినది. పార్టీలో చేరిన వారందరికీ సముచితస్థానం కల్పిస్తానని అందరు నాకోసం కష్టపడి పని చేసి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించే బాధ్యత మీ అందరిదని అలాగే మీకోసం నేను కూడా ఎప్పుడు అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మరియు రాయలసీమ టీడీపీ ఇన్చార్జి బీద రవిచంద్ర యాదవ్ పాల్గొన్నారు. మండల టిడిపి అధ్యక్షులు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, ఎక్స్ జెడ్పిటిసి గోవిందరెడ్డి, చంద్ర భాస్కర్ రెడ్డి వెంకట్రామిరెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి పందిటి మల్హోత్రా, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి యం. సుబ్బరాయుడు, వీరయ్య, లక్ష్మీదేవి నేతలు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : రంజాన్ పర్వదిన సందర్భంగా గురువారం నగరంలోని వైస్సార్ జిల్లా కమలాపురం నియోజకవర్గం చింతకొమ్మదిన్నె మండలం మామిలపల్లి లోని హాలీమా సాదియా ఈద్ గా మైదానము నందు రంజాన్ పండుగ ప్రార్థనలు జరిగాయి ఈ కార్యక్రమానికి గురువులు ముఫ్తీ రహీముల్లా ఖాన్ నిర్వహించినారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో కమలాపురం ఎమ్మెల్యే. పి. రవీంద్రనాథ్ రెడ్డి వైసిపి యువ నాయకులు అహ్మద్ బాషా స్టేట్ హజ్ కమిటీ చైర్మన్ ఘోసులజామ్ డిప్యూటీ మేయర్ నిత్యా నందరెడ్డి ప్రసాద్ రెడ్డి మండల, స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు. ప్రార్థన కార్యక్రమం కార్పొరేటర్ ఆరిఫుల్లా బాషా అధ్వర్యం లో జరిగింది. 8 వేల మంది పాల్గొని ప్రార్థనలు చేసినారు.

రవ్వలకొండలో అక్రమ మైనింగ్ వెంటనే నిలిపివేయాలి

విశాలాంధ్ర -మదనపల్లి : రవ్వలకొండ క్షేత్రం యొక్క విశిష్టతను భవిష్యత్తు తరాలకు అందించాలని ఏపీ స్వర్ణకార సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి అన్నారు. బ్రహ్మంగారి చారిత్రాత్మక ప్రదేశాలు కాపాడే బాధ్యత ప్రభుత్వాలదేనని ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ అప్పనపల్లి భాస్కరాచారి డిమాండ్ చేశారు. నాలుగు వందల సంవత్సరాల క్రితమే భూత, భవిష్యత్, వర్తమానాలు గురించి ప్రపంచానికి చాటి చెప్పిన కలియుగ ప్రత్యక్షదైవం శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి బ్రహ్మం కాలజ్ఞానం రాసిన బనగానపల్లె, రవ్వలకొండ, క్షేత్రం యొక్క విశిష్టతని భవిష్యత్తు తరాలకు అందించాల్సిన అవసరం నేటి ప్రభుత్వాలపై ఉందన్నారు. వీరబ్రహ్మేంద్ర స్వామి వారి భక్తులు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పిలుపు మేరకు అనేక మంది సంఘ నాయకులతో కలిసి చారిత్రాత్మక ప్రదేశాలను సందర్శించారు. ఈ సందర్భంగా అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ చారిత్రాత్మక ప్రదేశమైన రవ్వలకొండ అక్రమ మైనింగ్ వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పురావస్తు శాఖ ద్వారా ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చారిత్రాత్మకమైన ఈ ప్రదేశాన్ని పురావస్తు శాఖ ఆధీనంలోకి తీసుకొని చరిత్రను కాపాడాలని అలాగే శ్రీవీరబ్రహ్మేం ద్ర స్వామి వారి బ్రహ్మంగారి మఠం కందిమల్లయ్యపల్లె, బనగానపల్లె క్షేత్రాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రసాదం స్కీమ్ కింద చేర్చి పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించాలని భాస్కరాచారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరి దేవి మఠాధిపతులు వీరశివ కుమార్ స్వామి, ఆంధ్రప్రదేశ్ మాజీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సింహాద్రి కనకాచారి, శ్రీశ్రీ మాత ఈశ్వరీ దేవి సేవ ట్రస్ట్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘాల మాజీ ప్రధాన కార్యదర్శి గోడి నరసింహాచారి, ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి కుర్లపల్లి రంగాచారి, ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ పరిరక్షణ సమితి అధ్యక్షుడు అరుణాచారి, ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు డాక్టర్ చింతాడ బ్రహ్మానంద రావు, విశ్వహిందూ పరిషత్ ప్రతాపరెడ్డి, రంజిత్, పెద్ద ఎత్తున రాష్ట్రస్థాయి నాయకులు, వీరబ్రహ్మేంద్ర స్వామి భక్తులు పాల్గొన్నారు.

కృష్ణాజలాల క్రెడిట్ ఎవరిదో?

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజక వర్గం లో నలు దిశలా చేరిన కృష్ణాజలాల అంశం తెరపైకి రానుంది. ఎన్నికల వేళ ఈ అంశాన్ని వివిధ రాజకీయ పార్టీల నాయకులు తమదంటే తమదే నంటూ గొప్పలు చెప్పుకోవడం కనిపిస్తోంది. కృష్ణాజలాల పూర్వా పరాలను పరిశీలిస్తే..కృష్ణాజలాల రాకతో సుమారు నాలుగు దశాబ్దా లకాలం నాటి ఈ ప్రాంత రైతుల ఆకాంక్ష నెరవేరింది. చిత్రావతిలో కృష్ణాజలాలు పుష్కలంగా ఉండటంతో రైతులు కూడా వివిధ రకాల పంటలు సాగు చేసుకుంటున్నారు. గతంలో వర్షాధారంపై ఆధారపడి సాగు చేసుకునే రైతులకు కృష్ణాజలాలు కాస్త ఊరటనిస్తున్నాయి. చెరువుల్లోనూ చెక్‌డ్యామ్‌ల లోనూ పంట కాల్వలోనూ నీరు ఉండటంతో గొట్టపుబోర్లలో కూడా నీరు సమృ ద్ధిగా ఉంది. కృష్ణాజలాల రాకముందు సాగునీటి కోసం ఈ ప్రాంత రైతులు అష్టకష్టాలు పడేవారు. అప్పట్లో కరువు కాటకాలు, దుర్భిక్ష పరిస్థి తులు ఎదుర్కొన్నారు. ఒక ఏడాది వర్షం వస్తే తదనంతరం కరువు పరిస్థితులు నెలకొనేవి. చివరకు గొట్టపు బోర్లలో కూడా నీటి మట్టం తగ్గిపోవడంతో రైతుల పరిస్థితి దయ నీయంగా మారింది. ఒక వైపు వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు పండగ, మరోవైపు అరకొరగా పండిం చిన దిగు బడికి గిట్టుబాటు ధర లభించక రైతులు సతమతమ య్యేవారు. సాగునీరు లభించని పక్షంలో చీనీ, సన్ననిమ్మ వంటి ఉద్యాన పంటలు నిట్టనిలువునా ఎండిపోయాయి. దీంతో విధిలేని పరిస్థితుల్లో ఎండిన చీనీచెట్లు, సన్ననిమ్మ చెట్లకు రైతులు గొడ్డలికి పనిచెప్పాల్సి రావడం హృదయ విదారకరం. అలాగే మరికొంత మంది రైతులు చీనీచెట్లను తెగనరికి వంట చెరుకుగా బొగ్గుల బట్టీలకు విక్రయించు కోవాల్సిన దుస్థితి ఎదురైంది. పాతాళ అంచులుతాకేదాక లోతుచేసి నా గంగ పైకిరాని పరిస్థితి. ఇక 1500 నుంచి రెండువేల అడుగు లు లోతుచేసినా నీరు దొరకని పరిస్థితి. ఇలా కరువు కాటకాలు, దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొన్న అన్నదాతలకు కాలం కలిసొచ్చింది. కలిసొచ్చే కాలానికి నడిసొచ్చే కొడుకు పుడుతారన్న నగ్న సత్యం దివంగతనేత, ఉమ్మడి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చొరవతో అన్నదాతల కల సాకారమైంది. ఈ ప్రాంత వాసి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక సాగునీటి రంగంపై ఓ ఆలోచనకు వచ్చారు. జలయజ్ఞం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీంతో ఆయన హయాంలో గండికోట ప్రాజెక్టు సుమారు 80 నుంచి 90శాతం వరకు నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఆ తర్వాత మూడేళ్ల కాలం అంటే 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో ఉన్నా గండికోట ప్రాజెక్టు నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ఇక 2014లో అధికారం చేపట్టిన టీడీపీ అధినేత చంద్రబాబు గండికోట పూర్తి నిర్మాణానికి చేయూ తనందించారు. గండికోట ప్రాజెక్టు మిగులు నిర్మాణ పనులు చంద్ర బాబు హయాంలో పూర్తయ్యాయి. దీంతో పైడిపా లెం, చిత్రావతి ప్రాజెక్టులకు నీరందించేందుకు మార్గం సుగ మమైం ది. 2016లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో గండికోట నుంచి పైడిపాలెం రిజర్వాయర్‌కు నీళ్లు వచ్చాయి. తదు పరి ఏడాది అంటే 2017లో పైడిపాలెం నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా చిత్రావతికి నీరందించారు. 2019లో అధికారం చేపట్టిన వైసీపీ అధినేత వైఎస్ జగన్ సాగునీటి రంగంపై తండ్రి వైఎస్సార్ తరహాలో దృష్టి సారించారు. జగన్ పాలనలో అటు గండికోట ఇటు చిత్రావతి ప్రాజెక్టులకు పూర్తి స్థాయి లో నీటిని చేర్చారు. చిత్రావతిలో సుమారు 10టీఎంసీల నీరు ఉండేలా జగన్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీంతో పులివెం దుల నియోజకవర్గ ప్రాంతంలో చెరువు లలో కూడా నీరు పుష్కలంగా ఉంది. దీంతో 200 అడుగులు లోతు చేస్తే చాలు గంగ పైకి వస్తోందని రైతులు చెబుతున్నారు. రానున్న ఎన్నికల్లో కృష్ణాజలాల క్రెడిట్‌ను ప్రధానాంశంగా చేసుకోనున్నారు.

రంగరాయ చెరువులో పడి విద్యార్థిని మృతి

విశాలాంధ్ర -మదనపల్లి : అన్నమయ్య జిల్లా పెద్దతిప్ప సముద్రం మండలంలోని రంగరాయ చెరువులో పడి ఉప్పరోల్లపల్లికి చెందిన విద్యార్థిని లియో(13) మృతిచెం దగా, ఆ బాలిక మేనత్త ప్రమీల(30) పరిస్థితి విషమించింది. గురువారం వెలుగు చూసిన విషాదకర ఘటనపై వివరాలు.. పీటీఎం మండలంలోని ఉప్పరోల్లపల్లికి చెందిన ప్రమీల(30) ఊరికి సమీపంలోని రంగ రాయచెరువుకు బట్టలు ఉతకడానికి మేనకోడల్ని వెంటతీసుకుని వెళ్ళింది. ప్రమాద వశాత్తు ఇద్దరూ నీటిలోపడగా లియోమృతి చెందింది. ప్రమీలను స్థానికులు వెలికి తీయగా ఆమె పరిస్థితి విషమించడంతో బీ కొత్తకోటకు తరలించి అక్కడి నుంచి మదన పల్లికి తరలించారు ప్రథమ చికిత్స అనంత రం ఆమె పరిస్థితి మరింత విషమించడంతో తిరుపతి రుయాకు వెళ్లారు.. ఈ విషయమై ఎస్ఐ రవీంద్రబాబును వివరణ కోరగా తన కు ఎలాంటి ఫిర్యాదు అందలేదని చెప్పారు.

అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు పూలే

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: అణగారిన వర్గాల ఆత్మబంధువు మహాత్మ జ్యోతిరావు పూలే అని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ పేర్కొన్నారు. గురువారం తంబళ్లపల్లి నియోజకవర్గం, అంగళ్లు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను పి.సురేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో సాంఘిక దురాచారాలను రూపుమాపడానికి, సమ సమాజ స్థాపనకు పూలే చేసిన సేవలు అమోఘమన్నారు. తన సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి భారతీయులకు విద్యను అందించిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పూలే ఆశయ సాధన కోసం కృషి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ బీసీ సెల్ అధికార ప్రతినిధి సదాశివ, కేసీ రామచంద్ర, తెట్టు ఉప సర్పంచ్ భాస్కర్, పార్లమెంట్ బీసీ సెల్ కార్యదర్శి, సూరి, లక్ష్మన్న, జీవరత్నం, రమేష్ ,హరి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే

విశాలాంధ్ర -సుండుపల్లి : బడుగు బల హీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని దళిత సంఘాల నాయకుడు పల్లం నాగేంద్ర బీసీ నాయకుడు రమేష్ ఆచారి పేర్కొన్నారు ఏప్రిల్ 11 జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సంస్కరణ వ్యక్తి జ్యోతిరావు పూలే అని ఆయన చిన్నప్పుడే మానవ హక్కుల ప్రాథమిక సూత్రాలపై జ్ఞానాన్ని సంపాదించిన వ్యక్తి పూలే అని పేర్కొన్నారు.వెనుకబడిన అణగారిన వర్గాలకు ఆశా జ్యోతి గా జ్యోతిరావు పూలే సంస్కారణలు చేపట్టారని తెలిపారు. బాల్య వివాహల తో తో చిన్నతనంలోనే వితంతువులైన మహిళల్లో చైతన్యం తీసుకొచ్చిన సంఘ సేవకుడని పేర్కొన్నారు.

షర్మిలమ్మ పర్యటనను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పులివెందుల: ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని ఆ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రమేష్, పులివెందుల అసెంబ్లీ సువయ్య కమిటీ మెంబర్ కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డిలు కోరారు. పులివెందుల పట్టణంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రచార నిమిత్తం వైఎస్ షర్మిల రెడ్డి శుక్రవారం పులివెందుల ప్రాంతంలో పర్యటిం చనున్నారని తెలిపారు. పులివెందుల నియోజకవర్గ పరిధి లోని వేంపల్లి నుంచి ఉదయం 9.30 గంటల ప్రాంతంలో బస్సు యాత్ర ప్రారంభమవు తుందన్నారు. వేంపల్లి నుంచి వేముల మీదుగా మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో పులివెందుల చేరుకుంటారని తెలిపారు. ఇక్కడ భోజన విరామం అనంతరం సాయంత్రం నాలుగు గంటల ప్రాం తంలో ప్రజలను ఉద్దేశించి షర్మిల రెడ్డి ప్రసంగిస్తారన్నారు. అనంతరం లింగాల మీదుగా సింహాద్రిపురం చేరుకుం టారని తెలిపారు. అక్కడి నుంచి అంకాలమ్మ గూడూరు, బలపనూరు మీదుగా పులివెందుల కు చేరుకుంటారని తెలిపారు. ఈ యాత్రలో మాజీ రాజ్య సభ సభ్యులు తులసి రెడ్డి, జిల్లా ప్రెసిడెంట్ గుండ్లకుంట శ్రీరాములు పాల్గొంటారని వారు వెల్లడించారు. ఈ యాత్రను జయప్రదం చేయాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు.

బీజేపీ రాజంపేట ఎంపీ అభ్యర్థిని కలిసిన జనసేన, టిడిపి నాయకులు

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల పరిధిలోని చిన్న గొల్ల పల్లి పంచాయతీ మర్రిచెట్టు బిజెపి రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, దేశం పార్టీ రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి సుగువాసి బాలసుబ్రమణ్యం, రాజంపేట బిజెపి నాయకులు సాయి లోకేష్‌లను గురువారం తెలుగు దేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు దామోదర్ నాయు డు జనసేన పార్టీ నాయకులు శ్రీనివాసులు వెంకటరమణలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందజేశారు.

నీటి లీకేజీకి మరమ్మత్తులు చేయండి

విశాలాంధ్ర – కమలాపురం : నగరం నుండిపెద్ద చెప్పాలి రహదారి పక్కన గత కొన్ని రోజులుగా పైపులైను లీకేజీ అయ్యి నీరు వృధాగా పోతున్నాయి. నగరానికి సంబంధిం చిన చరవాణి ద్వారా సభ్యులు పత్రిక విలేకరులను కోరారు. ఇటువంటి లీకేజీలను సరి చేయడం వలన ఈ వేసవికాలంలో నీటి కొరత కొంతైనా తగ్గుతుందని చరవాణిలో ప్రజలు కోరుతున్నారు. సంబంధిత అధికారులు పైప్ లైన్ ను మరమ్మత్తులు చేయాలని వారు అందులో పేర్కొన్నారు.

జగన్ పాలనలో బీసీలకు మొండిచేయి: భూషేష్‌రెడ్డి, బిటెక్ రవి

విశాలాంధ్ర-తొండూరు: జగన్ పాలనలో బీసీలకు మొండిచేయి చూపారని కడప లోక్‌సభ టీడీపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డి, పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి బిటెక్ రవిలు విమర్శించారు. ఎన్నికల నేపధ్యంలో గురువారం వారు తొండూరులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మేనిఫెస్టో అంశాలను వారు గడప గడపకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జగన్ పాలనలో అన్ని రంగాలు కుదేలయ్యాయన్నారు. అన్ని వర్గాల ప్రజలను జగన్ మోసం చేశారని ధ్వజమెత్తారు. జగన్ ఈ ఐదేళ్ల పాలనలో దాడులు, కూల్చివేతలు, అక్రమ కేసులకే ప్రాధాన్యతనిచ్చారన్నారు. ఎస్సీలపై దాడులు పెరిగాయన్నారు. పోలీస్ యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకుని పాలన సాగిస్తున్న జగన్‌కు ఇవే చివరిరోజు లు అన్నారు. రాష్ట్రంలో కూటమి గాలి వీస్తోందన్నారు. టీడీపీ హయాంలో బీసీలకు అధిక ప్రాధాన్యత నిస్తామన్నారు. టీడీపీ అధికా రంలోకి రాగానే 50ఏళ్లకే బీసీలకు పించన్ అంద జేస్తారన్నారు. అలాగే సామా జిక భద్రతా పింఛన్ కూడా రూ.4వేలకు పెంచు తారన్నా రు. ఏప్రిల్ నుంచి పెరిగిన సొమ్ము జులై ఒకటో తేదీన రూ.4వేలతో పాటు మూడునెలలకు సంబంధించిన పెంచిన మరో రూ.3వేల కలిపి మొత్తం రూ.7వేలు అంజేస్తారని, అది కూడా ఇంటి వద్దకే వచ్చి పంపిణీ చేస్తారని వారు తెలిపారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని వారు విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనరు శివమోహన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పూలే సేవలు మరువలేనివి : ఎస్టీయు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికోసం మరియు మహిళల విద్య కోసం మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన సేవలు మరువ లేనివని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి పేర్కొన్నారు. జ్యోతీరావు పూలే 197వ జయంతి సందర్భంగా పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్టీయు నాయకులు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం జరిగిన సమావేశంలో రమణారెడ్డి మాట్లాడుతూ, స్వాతంత్ర్య ఉద్యమంతో పాటు నిమ్నవర్గాల అభ్యున్నతి కోసం పరితపించిన వ్యక్తిగా పూలే చరిత్రలో నిలిచిపోయారన్నారు. అంటరానితనం నిర్మూలన తోనే సమసమాజ స్థాపన జరిగి దేశాభివృద్ధి జరుగుతుందని ఆదిశగా పోరాటాం చేసిన వ్యక్తి అన్నారు. మహిళల విద్యాభివృద్ధితోనే సమాజం అభివృద్ధి చెందుతుందని నమ్మి,వారి హక్కులకోసం పోరాడిన వ్యక్తి పూలే అన్నారు. అణగారిన వర్గాల జీవితాల్లో అఖండ అక్షర జ్యోతులు వెలిగించి సమాజాన్ని చైతన్య పరిచిన మహనీయుడు పూలే అన్నారు. తన జీవిత భాగస్వామి సావిత్రీభాయి పూలేను చదువులతల్లిగా మార్చి, పాఠశాలలను స్థాపించి, తద్వారా ఎందరో మహిళలను విద్యావంతులుగా మార్చిన గొప్పదార్శనికుడని కొనియాడారు. జీవితాన్ని, కుటుంబాన్ని సమాజం కోసం ధారపోసిన త్యాగధనుడు అయిన పూలేను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్లు యు.సుబ్ర మణ్యం, ఓ.చంద్రహాసరెడ్డి, సీనియర్ నాయకులు బి.సుబ్బారెడ్డి, జిల్లా కార్యవర్గసభ్యులు పుల్లారెడ్డి, వెంకటరామయ్య, రాజగోపాల్ రెడ్డి, గురయ్య, నారాయణరెడ్డి, శ్రీనివాసులు, వెంకట సుబ్బయ్య, మండలశాఖల ప్రధానబాధ్యులు జయరామిరెడ్డి, సిద్దారెడ్డి, బాలఓబయ్య, బాలచెన్నయ్య మరియు గ్రామ సచివాలయ ఉద్యోగి వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

వైసీపీలో చేరిన 50 కుటుంబాలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని 31వ డివిజన్ రాజా ఖాన్ బాగ్ మస్జిద్ సమీపం నందు టిడిపి నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన ఇష్తికార్ , గౌస్, జాకీర్, సమీర్, జాఫర్ సాబ్, ఖాదర్ భాషా వారి మిత్ర బృందం. గురువారం ఉపముఖ్యమంత్రి వర్యులు ఎస్బి అంజాద్ భాషా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా నాయకులు జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు పూర్తి చేశారని ప్రజలు వైసీపీ ప్రభుత్వానికి ఓట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు ఈ క్రమంలో ఎంతోమంది వైసిపి పార్టీలో చేరేందుకు ముం దుకు వస్తున్నారని వారు తెలిపా రు. ఈ కార్యక్ర మంలో ఎస్ బి అహ్మద్ బాషా, అర్షద్ భాషా, యువ నాయకులు షేక్ ఉమేర్, కార్పొరేటర్లు అజ్మతుల్లా మహమ్మద్ షఫీ, కో ఆప్షన్ సభ్యులు హోరున్ బాబు, జిల్లా వక్ఫ్ బోర్డ్ వైస్ చైర్మన్ రిజ్వాన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఇబ్రహీం,నాయకులు అల్లా బకాష్, షేక్ జమీల్, ముష్తాక్ దేవి రెడ్డి ఆదిత్య , సోహెల్,జాకీర్, అఖిల్, జిలాన్, గౌస్,తదితరులు ఉన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే అని..ఆయన ఆశయాలు, కార్యాచరణ నేటికీ స్ఫూర్తిదాయకమనిఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రామాంజనేయులు అన్నారు మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా వైయస్సార్ జిల్లాలోని ఎస్టీఎఫ్ జిల్లా కార్యాలయంలో పూలే చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆధిపత్య విలువలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు జ్యోతిబాపూలే అని రామాంజ నేయులు కొనియాడారు. ఆయన ఆశయాలు అనుగుణంగా మహిళల విద్యాభివృద్ధికి, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి ఎఫ్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ తుపాకుల మురళి, జిల్లా గౌరవ అధ్యక్షులు ఆవుల శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రామచంద్ర, జిల్లా కార్యదర్శులు మదన్ రెడ్డి, శ్రీరాములు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-పులివెందుల: ఎన్నికల విధుల నిర్వహణకు వెళ్లే ఉద్యోగ, ఉపాధ్యాయులు పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్ టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సికె వెంకట నాథరెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధులకు వెళ్లే ఉద్యోగ, ఉపాధ్యాయులు ఓటును సద్వినియోగం చేసుకునేందుకు ఎన్నికల సంఘం పోస్టల్‌బ్యాలెట్ అవకాశం కల్పించిం దన్నారు. ఫారమ్‌నంబరు-12ను పూర్తి చేసి, ఎన్నికల ఆర్డర్ జిరాక్స్‌కాపీతో పాటు ఓటరు గుర్తింపుకార్డు (జిరాక్స్‌కాపీ)ని జతచేసిఓటు ఉన్న సంబంధిత తహ శీల్దార్ కార్యాలయం లేదా నియోజక వర్గ ప్రధాన కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఈ నెల 14వ తేదీలోప అందజేయాల్సి ఉందన్నారు. సంబంధిత పత్రాలను పరిశీలించిన ఎన్నికల అధికారులు ఓటు వేసే అవకాశం కల్పిస్తారన్నారు. కావున ఎన్నికల విధుల నిర్వహణకు వెళ్లే ఉద్యోగ, ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

సదాశివరాజుకు నివాళులు అర్పించిన సుగవాసి

విశాలాంధ్ర – సుండుపల్లి : మండల పరిధిలోని మడితాడు పంచాయతీ చంద్రాజుగారిపల్లికు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు పీఈటి సదాశివరాజు వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సుండుపల్లి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

రంజాన్ మాసం దానధర్మాలకు ప్రతీక

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రంజాన్ మాసంలో పేదలకు దానం చేయడం పరమపుణ్య కార్యక్రమమని రంజాన్ మాసంలో దానం చేయడం వలన స్వర్గప్రాప్తి కలుగుతుందని ఒంటిమిట్ట మండల మేడా మల్లికార్జునరెడ్డి వర్గీయు డు సాలాబాద్ బజ్జీ అన్నారు. గురు వారం రంజాన్ పండుగను పురస్కరిం చుకొని సాలాబాద్ గ్రామంలో తన స్వగృహంలో పేదలకు దాదాపు రూ.30వేలు విలువ చేసే వస్తువులు, నగదును పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం పేదల కు జకాత్ ఇవ్వడం పరమ పుణ్యకార్య క్రమమని పేదలకు దానం చేయడం పుణ్యమని దానధర్మాల వలన ఆస్తులు తగ్గవని ఆస్తులు పెరుగుతాయని దాంతో పాటుగా మనశ్శాంతితో పాటు స్వర్గప్రాప్తి కలుగుతుందన్నారు.